RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | గురువారం | పేజీలు : 6
సంపుటి : 3, సంచిక : 313 | నవంబర్ 20, 2025 | వెల : రూ.3-00



**పెట్టుబడుల పేరుతో మోసం జరుగుతోంది షర్మిల విమర్శ**

4లో..

- మాయని మచ్చలుగా మారుతున్న వైనం
- డిపార్ట్‌మెంట్ పరువు బజారున పడేస్తున్న సందర్భం
- కొందరి తీరుతో పోలీసు శాఖ ప్రతిష్ఠకు భంగం
- తాజాగా 'పరుగో పరుగు' అంటూ పంటపొలాల్లోకి ఎస్ఐ
- ప్రజల్లో పోలీసులు పలుచనకుండా చూడాలని పోలీస్ బాసుకు రిక్వెస్టు

# ఖాకీపై అవినీతి మరకలు



**వేద న్యూస్, క్రైమ్ బ్యూరో:**

ఖాకీపై అవినీతి మరకలు పడి..మాయని మచ్చలుగా మారుతున్నాయి. కొందరి తీరు వల్ల మొత్తం పోలీసు శాఖ ప్రతిష్ఠకే భంగం వాటిల్లుతున్నది. డిపార్ట్‌మెంటు పరువు నడీ బజారులో పలుచన బడుతున్నది..! తాజాగా ఓ ఎస్ఐ లంచం తీసుకుంటూ పట్టుబడ్డా.. తప్పించుకునేందుకు 'పరు గో పరుగు' అనుకుంటూ.. పంట పొలాల్లోకి పరుగు తీసిన ఉదంతంతో ..పోలీస్ శాఖ పరువును మరింతగా పలుచన బడేలా చేశారనే అభిప్రాయాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. కొందరు కరప్టెడ్ ఆఫీసర్ల వల్ల మొత్తం పోలీస్ డిపార్ట్‌మెంటు పరువు పోతోందని ఓ పోలీస్ అధికారి 'ఆఫ్ ది టాక్'లో అభిప్రాయపడ్డారు.

**- కరప్షన్ ఎందుకో?**

విధి నిర్వహణే ధ్యేయంగా, సమాజ రక్షణే కర్తవ్యంగా ముందుకు సాగుతూ పోలీసులు.. ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటున్నారు. కానీ, కొందరి తీరుతో జనానికి పోలీసులు పట్ల నమ్మకం పోయే ప్రమాదం ఏర్పడుతున్నది. 'అందరూ అంతే..' అనేలా అభిప్రాయాలు వ్యక్తమయ్యేలా పరిస్థితులు నెలకొంటున్నాయి. ధైర్యం, నమ్మకానికి ప్రతీకలుగా ఉండాల్సిన ఖాకీలు.. అవినీతి ఎందుకు చేస్తున్నారు? అనే విషయమై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. సమాజంలో హోదా, ప్రభుత్వ జీతంతో సంతృప్తిగా ఉద్యోగం చేయాల్సిన పోలీసులు ఎందుకు పక్కదోవ పడుతున్నారనే ప్రశ్నలకు అత్యాశే కారణమా? అనే ప్రశ్నలు వెంటాడుతున్నాయి. ఏదైమనా ఇటీవల కాలంలో అవినీతి చేస్తూ.. పోలీసులు.. ప్రజల్లో పలుచనవుతున్న సందర్భంగా తేటతెల్లంగా, సుస్పష్టంగా కనబడుతోంది. ఈ నేపథ్యంలో 'పోలీసు బాసు' ప్రత్యేక దృష్టి సారించి..డిపార్ట్‌మెంట్ ప్రక్షాళన దిశగా అడుగులు వేయాలని ప్రజలు కోరుతున్నారు. ఖాకీ దుస్తులపై జనం నమ్మకం కోల్పోకుండా ఉండేలా తగు చర్యలు వెంటనే తీసుకోవాలని అంటున్నారు.

**- మచ్చుకు కొన్ని 'అవినీతి' ఖాకీల వివరాలు..**

**అవినీతి అంతులేకుండా పోతోందని చెప్పడానికి..రాష్ట్రంలో 2025లో కొంతమంది పోలీసులు అవినీతి చేస్తూ.. ఏసీబీకి చిక్కిన ఘటనలు మచ్చుకు కొన్ని..**

**- తాజాగా ఓ కేసు విషయంలో రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా టెక్మాల్ ఎస్సై రాజేష్‌ను వల వేసి పట్టుకున్న ఏసీబీ అధికారులు. గోడ దూకి పారిపోయిన ఎస్సై..**

**–స్టేషన్ బెయిల్ మంజూరు కోసం రూ.40 వేలు లంచం డిమాండ్ చేసిన మణుగూరు ఎస్సై రంజిత్ ఏసీబీ అధికారులకు చిక్కాడు..**

**- ఓ ఇంటి వివాదంలో రూ.1 లక్ష డిమాండ్ చేసి ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన ములుగు పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్సై విజయ్‌కుమార్, కానిస్టేబుల్ రాజు..**

**- స్టేషన్ బెయిల్ ఇవ్వడం కోసం రూ.10వేలు లంచం తీసుకుంటుండగా చింతలపాలెం ఎస్సై అంతిరెడ్డిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు..**

**- బ్యాండ్ వాయించే వారి వద్ద రూ.15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన జగద్గిరిగుట్ట ఎస్సై శంకర్..**

**- రూ.వేల కోట్ల మేర మోసగించిన నిందితుడిని రూ.2 కోట్లు లంచం తీసుకొని వదిలేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ ఎస్సై శ్రీకాంత్‌గౌడ్‌ను సస్పెండ్ చేసిన హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్**

## తెలంగాణ జాగృతి అధినేత్రి కవిత అరెస్ట్



**- సింగరేణి భవన్ ముట్టడిలో ఉద్రిక్తత**

**వేద న్యూస్, హైదరాబాద్ :**


సింగరేణి సంస్థలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించాలని, మెడికల్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత చేపట్టిన ముట్టడిలో ఉద్రిక్తత ముదిరింది. నాంపల్లిలోని సింగరేణి భవన్‌ను ముట్టడించే ప్రయత్నంలో కవితతో పాటు జాగృతి నాయకులు, హెచ్ఎంఎస్ నేతలను పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట చోటుచేసుకుంది. అనంతరం కవిత సహా పలువురు నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. కవిత ఆటోలో సింగరేణి భవన్‌కు చేరుకోవడం, ఆ వెంటనే పెద్ద ఎత్తున జాగృతి కార్యకర్తలు సమీకరించుకోవడం పరిసరాల్లో ఉద్రిక్తతను పెంచింది. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ముట్టడి ప్రయత్నాన్ని నిరోధించారు. చివరికి కవితను, ఆమెతో వచ్చిన నాయకులను నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇటీవల బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన కవిత, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలిగా ప్రజా సమస్యలపై గళం వినిపిస్తున్నారు. ఈ క్రమంలో ఆమె 'జనం బాట' కార్యక్రమాన్ని ప్రారంభించి, నవంబర్ 17న సత్తుపల్లిలోని సింగరేణి ఉపరితల బొగ్గుగనులను సందర్శించారు. డిపెండెంట్ ఉద్యోగాల ఎంపికలో భారీ అన్యాయం జరిగిందని, 54 మందిలో ముగ్గురిని మాత్రమే నియమించి మిగతా వారిని రద్దు చేయడం అన్యాయమని ఆమె విమర్శించారు. సింగరేణి కార్మికుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కవిత మండిపడ్డారు. కాంట్రాక్ట్%-%అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను శాశ్వతం చేయాలని, వేజ్ బోర్డు ప్రకారం వేతనాలు చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే సంస్థలో సూపర్ స్పెషాలిటీ వైద్యశాల, కార్మికుల పిల్లలకు పాఠశాలలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. జాగృతి, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో నవంబర్ 19న సింగరేణి భవన్ ముట్టడి చేస్తామని ముందే ప్రకటించడంతో, ఉదయం నుంచే భారీగా పోలీసులు మోహరించారు. కవిత అరెస్టుతో సంఘటన రాజకీయ వాతావరణంలో తీవ్ర చర్చకు దారితీసింది.

## హిడ్మా హత్యను ఎన్‌కౌంటర్‌గా చూపిస్తున్నారు..!

**వేద న్యూస్, హైదరాబాద్ :**

మావోయిస్టు అగ్రనేత మడ్వి హిడ్మాను చంపి దానిని ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరిస్తున్నారని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థను ప్రభుత్వం ఖూనీ చేస్తోందని మండిపడ్డ ఆయన, మావోయిస్టులపై జరుగుతున్న ఎన్‌కౌంటర్లను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ గురువారం మావోయిస్టుల ఎన్‌కౌంటర్ల అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. హిడ్మా ఆశ్రయం కోరితే తానే చూసుకునేవాడినని, అతన్ని స్వయంగా డీజీపీ వద్దకు తీసుకెళ్లి లొంగదీసే అవకాశం ఉందని తెలిపారు. అయినప్పటికీ హిడ్మాను చంపి దానిని ఎన్‌కౌంటర్‌గా చూపించడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టులతో

మిగతా 3వ పేజీలో..



## టెట్ కోసం ఉచిత డిజిటల్ కోచింగ్

- 44 రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం
- రోజుకు 4 గంటల ప్రత్యక్ష పాఠాలు
- టి-సాట్ నిపుణ, విద్య చానెళ్లలో ప్రసారాలు

3లో..



## వేగంగా, పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు

**- రాష్ట్ర మంత్రి జూపల్లి**

**వేద న్యూస్, కొల్లాపూర్ :**

రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు వేగంగా, సజావుగా కొనసాగుతున్నాయని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. కొల్లాపూర్ మండలం ఎన్మనబెట్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతుల సంక్షేమం ప్రభుత్వానికి ప్రథమ కర్తవ్యమని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. రైతులకు న్యాయమైన మద్దతు ధర చేరాలనే లక్ష్యంతో పారదర్శక

మిగతా 3వ పేజీలో..

# మహిళల ఆత్మగౌరవానికి కోటి చీరలు

**- కోటి మహిళలకు చీరల పంపిణీపై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన దిశానిర్దేశం**

**వేద న్యూస్, హైదరాబాద్ :**

కోటి మంది మహిళలకు కోటి చీరలను పంపిణీ చేసే సంక్షేమ కార్యక్రమంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అధికారులు సమగ్ర సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టంగా ఆదేశించారు. "మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి" కార్యక్రమం కింద ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీపై సచివాలయంలో జరిగిన సమీక్షలో సీఎం కీలక నిర్ణయాలు ప్రకటించారు. సీఎం లాంఛనంగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్యల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఏ ఒక్క మహిళ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సంప్రదాయంగా ఆడపడుచులకు సారె ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని సీఎం చెప్పారు.

విభాగాలన్నీ సమన్వయంతో పనిచేస్తూ నియోజకవర్గాల వారీగా అధికారులను ప్రత్యేకంగా నియమించాలని ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యేలతో పాటు ప్రజాప్రతినిధులందరినీ కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తూ నిర్ణయించిన గడువులోగా చీరల పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధులకు స్పష్టమైన సమాచారం చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా సమాఖ్యలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు మరింత గుర్తింపు వచ్చేలా శిల్పారామంలో ఇందిరా శక్తి బజార్ ఏర్పాటు చేసినట్లు సీఎం వివరించారు. అలాగే అమెజాన్ ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అమ్మకాలు జరిగేలా ప్రభుత్వం చర్చలు జరుపుతుందని వెల్లడించారు. ఇప్పటికే 27 వేల కోట్ల రూపాయల వడ్డీరహిత రుణాలు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్లు అప్పగించడం వంటి చర్యలతో మహిళల ఆర్థిక శక్తి పెరుగుతోందని గుర్తుచేశారు.

గతంలో డ్రెస్‌కోడ్ లేకపోవడం, రుణాల పంపిణీ లోపాలు వంటి సమస్యలను సరిచేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. చీరల పంపిణీని పండుగ వాతావరణంలో జరపాలన్నదే ప్రభుత్వ సంకల్పమని సీఎం స్పష్టం చేశారు. భవిష్యత్తులో చేపట్టే ప్రతి సంక్షేమ కార్యక్రమానికి ఇది ప్రామాణికంగా నిలవాలని తెలిపారు.

2034 నాటికి కోటి మంది

మిగతా 3వ పేజీలో..



వేద న్యూస్

గురువారం నవంబర్ 20, 2025

# పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం



**వేద న్యూస్, హనుమకొండ:**

పాఠశాల విద్యార్థులకు దంత సమస్యల పై దంత వైద్యుల సాకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. హనుమకొండ లోని శ్రీ చైతన్య సీబీఎస్ఇ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో తమ పాఠశాల విద్యార్థులకు దంత సమస్యలపై వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దంత వైద్యులు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి సమస్యలు ఉన్న విద్యార్థులకి మందులను పంపిణీ చేసి మరియు దంత సమస్యలు రాకుండా ఉండడానికి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ, డీన్ కర్ణాకర్ , ప్రైమరీ ఇంచార్జ్ షాహిన్ , ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్రావణి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కేయూ వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ నియామకం



**వేద న్యూస్ కేయూ క్యాంపస్:**

కాకతీయ విశ్వవిద్యాలయ వ్యాయమ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా వ్యాయమ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్) డాక్టర్ పి. భాస్కర్ ను కేయూ విసి ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు ఒక సంవత్సర కాలానికి నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారీచేసారు. డాక్టర్ భాస్కర్ ప్రస్తుత ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ నుండి భాధ్యతలు స్వీకరిస్తారు, గతంలో కుడా డాక్టర్ భాస్కర్ ఈకళాశాలకు ప్రిన్సిపాల్ గా పని చేసారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ భాస్కర్ ను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు




**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 6వ రోజు కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈసందర్భంగా కేయూ ఇంగ్లీష్ విభాగాధిపతి, సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ డైరెక్టర్ డా. ఆర్. మేఘనా రావు వ్యక్తిగత, వృత్తిపరమైన విజయాల్లో కమ్యూనికేషన్ నైపుణ్యాల ప్రాముఖ్యత అనే అంశంపై విద్యార్థులకు ఒక ప్రత్యేక అవగాహన సెషన్ నిర్వహించారు. ఈసందర్భంగా వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం వంటి భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు అవసరమైన పద్ధతులు, ఉదాహరణలు వివరించారు. అలాగే పోటీ పరీక్షల్లో ఆంగ్ల భాషను సమర్ధవంతంగా ఎలా నిర్వహించుకోవాలి అనే విషయం పై కూడా విద్యార్థులకు విలువైన చిట్కాలను అందిం చారు. ఈసెషన్‌లో సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి లైబ్రరీ ఇన్‌చార్జ్ శ్రీ ఐజాక్ ప్రభాకర్, లైబ్రరీ అసిస్టెంట్ జవహర్, లైబ్రరీ సిబ్బంది పాల్గొన్నారు. సాయంత్రం సెషన్ లో డిజిటల్ యుగంలో లైబ్రరీల ప్రాముఖ్యత అనే అంశంపై "రంగోలి పోటీ" నిర్వహించబడింది. ఈపోటీలకు న్యాయనిర్ణేతలుగా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, ప్రిన్సిపాల్ ఆచార్య పి. అమరవేణి, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె. కృష్ణవేణి, మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. కె. బిక్షాలు వ్యవహరించారు. న్యాయనిర్ణేతలు రంగోలి పోటీలో మొదటి మరియు రెండవ బహుమతులను ప్రకటించారు.

# మహిళల ఆర్థిక సాధికారత పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉంది



**వేద న్యూస్, నాగర్‌కర్నూల్ :**

రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వ హించిన సమీక్షలో నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న పర్యాటక, సాం స్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మహిళల ఆర్థిక పురోగతికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. మహిళా సంఘాలు రాష్ట్ర అభివృద్ధికి ఆధార స్తంభాలుగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం సహా పలు కార్యక్రమాల ద్వారా గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని జూపల్లి తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు విస్తృతంగా రుణాలు మంజూరు చేయడంతో పాటు, వారి ఆర్థిక స్వావలంబన కోసం పెట్రోల్ బంకలు, క్యాంటీన్లు, సౌర విద్యుత్ యూనిట్ల ఏర్పాటు వంటి అవకాశాలను కల్పిస్తోందని వెల్లడించారు. క్రమశిక్షణ, నమ్మకానికి ప్రతీకలైన మహిళా సంఘాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్నాయని ఆయన అన్నారు. మహిళలు కష్టపడి కూడబెట్టిన డబ్బును అవసరంలేని ఖర్చులకు వెచ్చించకుండా, అత్యవసర సందర్భాల్లో మాత్రమే వినియోగించాలని జూపల్లి సూచించారు. ముఖ్యంగా పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్చడానికి అధికంగా ఖర్చు చేయడం అనవసరమని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ఉన్నత ప్రమాణాల మౌలిక సదుపాయాలు, నిష్ణాతులైన మహిళా సంఘ సభ్యులు గ్రామీణ కుటుంబాలకు చైతన్యం కల్పించి, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా మార్గనిర్దేశం చేయాలని మంత్రి సూచించారు. మహిళల సుస్థిర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మరింత ఫలితాలు ఇవ్వాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# నగరాన్ని ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దడమే ధ్యేయం




**వేద న్యూస్, వరంగల్:**

వరంగల్ నగరాన్ని ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దడమే ధ్యేయం నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.బుధవారం వరల్డ్ టాయిలెట్ డే (నవంబర్ 19)ను పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో సెప్టిక్ ట్యాంక్, పబ్లిక్ టాయిలెట్ నిర్వాహకులు శానిటేషన్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని ఉత్తమ సేవలు అందించిన సెప్టిక్ ట్యాంక్, పబ్లిక్ టాయిలెట్ నిర్వాహకులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సెప్టిక్ ట్యాంక్ శుభ్రత పై ప్రజలలో అవగాహన కోసం సెప్టిక్ ట్యాంక్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన ర్యాలీ నీ మేయర్ కమిషనర్ లు సంయుక్తంగా ప్రారంభించారు. అంతకు ముందు ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ మాట్లాడుతూ సమగ్రంగా బహిరంగ మల మూత్రాల విసర్జన రహిత నగరం గా తీర్చిదిద్దడానికి కృషి చేయడం జరుగుతుందని ఇందుకోసం చట్టం లో సూచించిన విధం గా ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి తప్పని సరిగా ఇంటి లో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ సైతం సెప్టిక్ ట్యాంక్ ను శుభ్రపరచుకోవాలనీ ఇందుకోసం గతం లో అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కీ) వారి సహకారంతో హన్మకొండ లోని ఆదర్శ కాలనీలో ప్రయోగాత్మకం గా చేపట్టి విజయ వంతం అయ్యామని ప్రజలు బహిరంగంగా మల మూత్ర విసర్జనకు చేయకుండా పబ్లిక్ టాయిలెట్స్ ను వినియోగించుకోవాలని సేకరించిన మలాన్ని అమ్మవారి పేట లో గల ఎఫ్ఎస్టిపికి తరలించబడుతుందని మేయర్ అన్నారు. సెప్టిక్ ట్యాంక్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన ర్యాలీ బల్దియా ప్రధాన కార్యాలయం నుండి కాకతీయ మెడికల్ కళాశాల వరకు బైక్ ర్యాలీ కాకతీయ మెడికల్ కళాశాల నుండి ఖాజీపేట వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సిఎంహెచ్ ఓ డా. రాజారెడ్డి, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఎంహెచ్ఓ డా.రాజేష్, సానిటరీ సూపర్ వైజర్ లు గోల్కొండ శ్రీను, నరేందర్, భాస్కర్ తో పాటు సూపరిండెంట్ దేవేందర్, ఆస్కీ ప్రతినిధి రాజ్ మోహన్ రెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# యువతే దేశానికి వెన్నెముక




- యువత రాజకీయాల్లో రాణించాలి
- ప్రజా ప్రతినిధులుగా ఎదగాలి
- స్థానిక సమస్యలపై పోరాడాలి
- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

హంటర్ రోడ్ సత్యం కన్వెన్షన్ హాల్ లో వరంగల్ పార్లమెంట్ బీజేవైఎం కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బీజేవైఎం వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్, మాజీ శాసనసభ్యులు మార్తనేని ధర్మారావు, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రపంచంలోనే యువ శక్తి కలిగిన దేశం మన భారతదేశం, యువత రాజకీయాల్లో రాణించడం అనేది సమాజానికి చాలా ముఖ్యం, ఎందుకంటే వారు దేశ భవిష్యత్తును ప్రభావితం చేయగలరు. యువత తమ అభిప్రాయాలను ఏర్పరచుకోవడం, విద్యార్థుల సమస్యలపై, నిరుద్యోగులకు బాసటగా, ప్రజా సమస్యలపై అవగాహన కలిగి ఉండటం, మరియు చురుగ్గా రాజకీయ ప్రక్రియల్లో పాల్గొనడం ద్వారా ఇది సాధించవచ్చని అన్నారు. కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఎన్నికల్లో గెలవాలని కాంగ్రెస్ అడ్డగోలుగా హామీలు ఇచ్చిందని, ఆ హామీలను ప్రాక్టికల్‌గా అమలు చేసే పరిస్థితి లేదని గంట రవికుమార్ స్పష్టం చేశారు. ఆదాయ వనరులు పెంచుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వైఖరితో రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులు ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక లక్ష్యాలతో యువత రాజకీయాల్లోకి రావాలని, ఎన్నికలప్పుడే కష్టపడితే రాజకీయాల్లో రాణించలేమని చెప్పారు. ప్రజాప్రతినిధులకు హాలీడేస్ ఉండవని, నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటేనే ప్రజలు ఆదరిస్తారని అన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, హన్మకొండ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు పిట్టల భరత్ మరియు బీజేవైఎం రాష్ట్ర, జిల్లా పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'దుర్గ' ఆస్పత్రిలో ఆర్థో సర్జన్

- నిపుణుడైన డాక్టర్ తరుణ్ సింగ్ అందుబాటులో..



**వేద న్యూస్, జమ్మికుంట:**

జమ్మికుంట పట్టణంలోని కొండూరి కాంప్లెక్స్ ఎస్బీఐ ఎదురు లైన్‌లోని దుర్గ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలో ఆర్థోపెడిక్ సర్జన్ అందుబాటులోకి వచ్చినట్టు ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ పి.కిరణ్ గౌడ్ తెలిపారు. జమ్మికుంట పట్టణ, మండల, పరిసర ప్రాంత ప్రజల సౌకర్యార్థం కిమ్స్‌లో పని చేసిన ఆర్థోపెడిక్, రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ తరుణ్ సింగ్ 24/7 అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించనున్నారని వెల్లడించారు. ఎంబీబీఎస్ ఎంఎస్ ఆర్థో, ఎఫ్ఐజేఆర్, ఎఫ్ఐటి(కిమ్స్ ఆస్పత్రి), జాయింట్ రీప్లేస్‌మెంట్ స్పైన్ స్పోర్ట్స్ ఇంజూరీస్, పెయిన్ మేనేజ్‌మెంట్, రోబోటిక్ సర్జన్‌గా పేరు గాంచిన డాక్టర్ తరుణ్ సేవలను ప్రజలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఆర్థో సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, జమ్మికుంట పట్టణంలోని దుర్గ ఆస్పత్రిని సంప్రదిస్తే చాలని, వైద్య సేవలు అందించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఆర్థో సర్జన్‌గా పదేండ్ల అనుభవం కలిగిన డాక్టర్ తరుణ్ సింగ్ సేవలందిస్తారని పేర్కొన్నారు. రోబోటిక్ సర్జన్‌గా పేరు గాంచిన తరుణ్ సింగ్ కిమ్స్ ఆస్పత్రిలో చక్కటి సేవలందించారని వెల్లడించారు.

**సరసమైన ధరలకే చక్కటి వైద్యం: డాక్టర్ తరుణ్ సింగ్**

సరసమైన ధరలకే చక్కటి వైద్యాన్ని అందించనున్నట్టు డాక్టర్ తరుణ్ సింగ్ తెలిపారు. జమ్మికుంట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు తమ మోకాలి సంబంధిత సమస్యలకు ట్రీట్‌మెంట్ కోసం 24/7 దుర్గ ఆస్పత్రిని సంప్రదించొచ్చని వైద్యుడు తరుణ్ సింగ్ బుధవారం పేర్కొన్నారు. చాలా వరకు మోకాలి నొప్పులన్నింటికీ రిప్లేస్‌మెంట్ చేయాల్సిన అవసరం లేదని చెప్పారు. స్టేజ్1,2,3 లలో మందుల ద్వారా నయమవుతుందన్నారు. ఆపరేషన్ అవసరం లేకుండానే మోకాలి, నడుము నొప్పులు నయం చేయబడుతాయని పేర్కొన్నారు. ప్రజలకు అవగాహన నిమిత్తం ఉచిత కన్సల్టేషన్ క్యాంప్‌లు కూడా ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**వేద న్యూస్, కరీమాబాద్ :**

గ్రేటర్ వరంగల్ 40వ డివిజన్ కరీమాబాద్‌లోని రామస్వామి గుడి వద్ద భారతదేశ మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 40వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీర్జా అత్తర్ నేతృత్వంలో కేక్ కట్ చేసి, దేశానికి ఇందిరాగాంధీ చేసిన సేవలు, కృషి మరియు నాయకత్వ గుణాలను స్మరించుకున్నారు.తరువాత అంగన్వాడీ సెంటర్లను సందర్శించిన మీర్జా అత్తర్, పిల్లలకు పండ్లు మరియు స్నాక్స్ అందజేశారు. అలాగే అంగన్వాడీ సెంటర్లకు ఫ్యాన్ మరియు ఎల్ఈడి ట్యూబ్‌లైట్లు అందజేస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోదాటి అనిల్, దయ్యాల వీరేశం, రాముల అయ్యప్ప, తోట సతీష్, రాజు, లింగబత్తిని బిక్షపతి, అంగన్వాడీ టీచర్లు మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మగౌరవానికి కోటి చీరలు

మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం వెల్లడించారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాల్లో సమస్యలు తగ్గి, సమాజంలో స్థిరత్వం పెరుగుతుందని ఆయన అన్నారు. కుల గణన ద్వారా సేకరించిన డేటా ఆధారంగా ఫేషియల్ రికగ్నిషన్, ఆధార్ నమోదు వంటి పారదర్శక పద్ధతుల్లో చీరలు అందించాలని ఆయన హితవు పలికారు. విభిన్న జిల్లాల మహిళా సమాఖ్యల ప్రతినిధులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. చీరల నాణ్యత, రంగులు, డిజైన్లు అద్భుతంగా ఉన్నాయని సిరిసిల్లా, ఆసిఫాబాద్ సమాఖ్యలు వెల్లడించగా, పెట్రోల్ బంకుల నిర్వహణపై నారాయణపేట సమాఖ్య ప్రతినిధుల నుంచి సీఎం ప్రత్యక్ష సమాచారం తీసుకున్నారు. చివరగా సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొనగా, కార్యక్రమం విజయవంతంగా కొనసాగేందుకు అవసరమైన దిశానిర్దేశాలు సీఎం ఇచ్చారు.

# హిడ్మా హత్యను ఎన్‌కౌంటర్‌గా చూపిస్తున్నారు..!

చర్చలు జరిపి సమస్యల మూలాలు తెలుసుకోవడం ప్రభుత్వ ధర్మమని కూనంనేని సూచించారు. చంపడం పరిష్కారం కాదని, అరెస్టు చేసి చట్టం ముందు పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్రానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే ఈ హత్యలపై విచారణ ఆదేశించాలని ఆయన కోరారు. దేవ్‌జీ కూడా పోలీసుల చెరలో ఉన్నట్లు సమాచారం వస్తోందని, పోలీసులు అదుపులో ఉంచుకున్నవారి పూర్తి జాబితా బయటపెట్టాలని డిమాండ్ చేశారు. మరోవైపు 2026 మార్చికల్లా మావోయిజాన్ని నిర్మూలిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను కూనంనేని తప్పుబట్టారు. “ఇదేమైనా యుద్ధమా?” అని ప్రశ్నిస్తూ, దండకారణ్యంలో ఉన్న విలువైన ఖనిజ సంపద కోసం మావోయిస్టులను హతమారుస్తున్నారని ఆరోపించారు. ఏకపక్ష కాల్పులను కూడా ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరించడం దారుణమని బండి సంజయ్‌పై కూడా విమర్శలు గుప్పించారు. హింసను విడిచిపెట్టి శాంతియుత పరిష్కారాల దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలి తప్ప ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి ముప్పు అని కూనంనేని హెచ్చరించారు.

# వేగంగా, పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు



వ్యవస్థను ప్రభుత్వం అమలు చేస్తోందని జూపల్లి తెలిపారు. ఏ గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2,389, సాధారణ రకానికి రూ. 2,369 మద్దతు ధరతో పాటు సన్నలకు అదనంగా రూ. 500 బోనస్ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు కొనుగోళ్ల జరుగుతున్న ఈ అవకాశాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారిక కేంద్రాల్లోనే ధాన్యం విక్రయం చేయాలని, మధ్య దళారులపై నమ్మకం ఉంచి మోసపోవద్దని మంత్రి రైతులకు సూచించారు. కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా బాధ్యతగా వ్యవహరించాలని, ప్రణాళికాబద్ధంగా కొనుగోళ్లు జరిగేలా చూడాలని ఆయన ఆదేశించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలోనే వరిధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సన్న, దొడ్డి రకం ధాన్యం 17 శాతం తేమ ఉన్నా కొనుగోలు తప్పనిసరిగా జరగాలని మంత్రి స్పష్టంచేశారు. ధాన్యం తూకం జరిగిన వెంటనే రైతుకు రసీదు ఇవ్వాలని, అనంతరం ధాన్యం మిల్లులకు తరలించే బాధ్యత పూర్తిగా పౌర సరఫరాలు మరియు వ్యవసాయ శాఖ అధికారులదేనని మంత్రి జూపల్లి వివరించారు. రైతుల ధాన్యానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

# టెట్ కోసం ఉచిత డిజిటల్ కోచింగ్



**వేద న్యూస్, హైదరాబాద్ :**

టెట్ అభ్యర్థుల కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టీజీ–టెట్ 2026 పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల ప్రయోజనార్థం రేవంత్ ప్రభుత్వం డిజిటల్ ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఐటీ,ఇండస్ట్రీస్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఈ కొత్త పథకాన్ని ప్రారంభిస్తూ, అభ్యర్థులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రత్యక్ష ఓరియంటేషన్ క్లాసులు నవంబర్ 19న టి–సాట్ ద్వారా ప్రారంభమవుతున్నాయి. అనంతరం వరుసగా 44 రోజులపాటు 200 ఎపిసోడ్‌లతో కూడిన నిరంతర శిక్షణ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించనుంది. టెట్ పేపర్–1 మరియు పేపర్–2 రాయడానికి సిద్ధమవుతున్న అభ్యర్థులందరికీ ఇది పెద్ద సహకారంగా ఉండనుంది. రోజుకు మొత్తం 4 గంటలపాటు ప్రత్యేక పాఠాలు ప్రసారం కానున్నాయి. టి–సాట్ నిపుణ చానెల్‌లో ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు ప్రత్యేక తరగతులు ఉంటాయి. టి–సాట్ విద్య చానెల్‌లో ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు శిక్షణ అందజేయనున్నారు. ఈ రెండు భాగాల్లోనూ టెట్‌కు అవసరమైన ప్రధాన అంశాలను నిపుణులు బోధించనున్నారు. పాఠ్యాంశాలలో చైల్డ్ డెవలప్‌మెంట్, పెడగోగీ, సైకాలజీ, ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్, గణితం, సోషల్ స్టడీస్‌తో పాటు ఇంగ్లీష్, తెలుగు మరియు ఇతర అవసరమైన సబ్జెక్టులు ఉంటాయి. టెట్ అభ్యర్థులు తమ పరీక్షా సిద్ధతలో ఈ పాఠ్యాంశాలు అత్యంత కీలకమని అధికారులు చెప్పారు. ఈ డిజిటల్ కోచింగ్ టి–సాట్ ఉపగ్రహ చానెల్‌లతో పాటు టి–సాట్ మొబైల్ యాప్, యూట్యూబ్‌లో కూడా అందుబాటులో ఉండనుంది. సాంకేతికతను ఉపయోగించి రాష్ట్రంలోని ప్రతి అభ్యర్థి నాణ్యమైన శిక్షణ పొందేలా ప్రభుత్వం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించింది.

# ఆత్మరక్షణకు వెపన్స్ ఇవ్వాలి

## – అటవీ శాఖ వారికి.. స్వచ్ఛంద సంస్థలు



**వేద న్యూస్, నాగర్ కర్నూల్:**

ఇటీవల కొల్లాపూర్ మండలం ముక్కుడుగుండం గ్రామ శివారులో ఫారెస్ట్ సెక్షన్, బీట్ ఆఫీసర్ల పై జరిగిన దాడిని 8 ఎన్జీవో సభ్యుల బృందం బుధవారం తీవ్రంగా ఖండించింది. ఘటన జరిగిన స్థలానికి వెళ్లి పోడుచేసిన అటవీ భూమిలో తిరిగి చెట్లు నాటుతున్న ఫారెస్ట్ అధికారులను కలిసి ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకుని బృంద సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా వివిధ ఎన్జీవో స్థల ప్రతినిధులు మాట్లాడుతూ.. సహజంగా ఏర్పడిన ప్రకృతి అడవులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందని, అడవులపై గొడ్డలి వేట్లను వెంటనే ఆపకపోతే రాబోయే తరాలకు, ఇతర జీవులకు, జీవవైవిధ్యానికి మనుగడ ఉండదని చెప్పారు. తక్షణమే రాష్ట్ర అటవీ అధికారులు స్పందించి దాడి జరిగిన ప్రదేశాన్ని పరిశీలించాలని, అలాగే కిందిస్థాయి ఫారెస్ట్ సిబ్బందిపై జరుగుతున్న దాడిని తీవ్రంగా ఖండిస్తూ.. దాడి చేసిన వ్యక్తులపై వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972 ప్రకారం తగిన సెక్షన్ల కింద, అక్రమ పోడు చేసి, అడవిని కాపాడే విధులు నిర్వర్తిస్తూ అడ్డొచ్చిన అధికారులపై చేసిన భౌతిక దాడుల బాధ్యులపై కేసులను నమోదు చేయాలని స్టేట్ ఫారెస్ట్ అధికారులను కోరారు. అలాగే వెంటనే ఫారెస్ట్ ఎఫ్ ఆర్ వో లకు ,బీట్ ఆఫీసర్లకు వెపన్లను ప్రభుత్వం అందజేయాలని వాళ్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

**ఫారెస్ట్ రేంజ్ సిబ్బందిలో కొరత**

కొల్లాపూర్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలో సిబ్బంది కొరత చాలా ఎక్కువగా ఉందని, 33 బీట్ ఆఫీసర్లు ఉండాల్సిన స్థానంలో కేవలం 10 మంది బీట్ ఆఫీసర్లు మాత్రమే విధుల్లో ఉన్నారని చెప్పారు. తక్షణమే ప్రభుత్వం కొల్లాపూర్ రేంజ్ పరిధిలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లను ఇతర ఫారెస్ట్ సిబ్బందిని వెంటనే నియమించాలని వాళ్లు ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కుటుంబాన్ని సైతం పక్కనపెట్టి గొడ్డలి వేట్లకు కబ్జాకు గురైన దిల్దారు తిప్ప అడవి ప్రాంతంలో బుధవారం ఎఫ్డిఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో దాదాపు 2000 మొక్కలను అధికారులు ఎన్జీవో సంస్థల సభ్యులు కలిసి రీప్లాంటేషన్ చేసినట్టు తెలిపారు. కొల్లాపూర్ మండలం రేంజ్ పరిధిలోని ముక్కిడిగుండం మొలచింతలపల్లి పరిసర ప్రాంతం ఉన్న కమిలికుంట ,దిల్దార్ తిప్పా ప్రాంతాల్లో అక్రమంగా కొందరు దళారులు రాజకీయ వ్యక్తుల పలుకుబడులతో అడవి చెట్లను నరకడానికి ఎకరాకు రూ. 25 వేల చొప్పున లేబర్ తో ఒప్పందం కుదుర్చుకొన్నారని ఆరోపించారు. అడవిని నరకించి అడవి భూమిని చదును చేసి తిరిగి అదే భూమిని ఎకరాకు రూ. 3 లక్షల కు అమ్ముతూ అడవి పై వ్యాపారాలు చేస్తున్నారని విమర్శించారు. ఇట్టి అక్రమాలను అడ్డుకోవడానికి వెళ్ళిన కొల్లాపూర్ ఫారెస్ట్ అధికారులపై రాజకీయ దళారులు దాడులను చేస్తున్నారన్నారు. ఫారెస్ట్ వాళ్ళని భయభ్రాంతులకు గురి చేస్తూ రాజకీయ బినామీలను ఉంచి తమకు రాజకీ య పలుకుబడులు ఉన్నాయి అంటూ ప్రజలకు చెప్పి వాళ్లను మభ్య పెడుతూ త్వరలో మీకు పట్టాలను చేయిస్తామని నమ్మబల్కుతూ వారి నుండి లక్షల్లో డబ్బులు వసూలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు అని ఆరోపణలు ఉన్నాయని చెప్పారు.

**ఫారెస్ట్ అధికారులకు రక్షణ కరువు?**

ఫారెస్ట్ అధికారులకు రక్షణ రోజురోజుకు కరువు అవుతుందని ఎన్జీవో సంస్థల సభ్యులు అన్నారు. అడవిలో విధి నిర్వహణలో ఉన్న ఫారెస్ట్ అధికారులపై పోడు కబ్జాదారులు చేస్తున్న దాడులను ఎన్జీవో సభ్యులు తీవ్రంగా ఖండిస్తూ, ఫారెస్ట్ అధికారులకు ప్రభుత్వం తక్షణమే వెపన్స్ను అందజేయాలని వాళ్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పోలీస్ ప్రొటెక్షన్ కూడా వారికి కల్పించాలని,అలాగే ప్రమాదం జరిగి ఫారెస్ట్ అధికారులు ఎవరైనా మరణిస్తే వాళ్లకు ప్రమాద బీమాను ఏర్పాటు చేయాలని వాళ్లు ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా కుటుంబాలను సహితం పక్కనపెట్టి కబ్జాకు గురైన నల్లమల్ల అడవి దిల్దార్ తిప్ప ప్రాంతంలో తిరిగి రీ ప్లాంటేషన్ మొక్కలను నాటారని అందుకు డీఎఫ్ఓ ఎఫ్డిఓ ఫారెస్ట్ అధికారులను సిబ్బందిని ఎన్జీవో సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. అలాగే సిబ్బంది కొరత విషయాన్ని రాష్ట్ర ఫారెస్ట్ ఉన్నతాధికారుల దృష్టికి రాతపూర్వకంగా తీసుకెళ్తామని వాళ్లు



తెలిపారు.

**అంతరిస్తున్న అడవిని కాపాడండి**

రోజురోజుకు గొడ్డలి వేట్లకు అంతరించిపోతున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అడవులను కాపాడాల్సిన బాధ్యత అడవి శాఖలకు చెందిన మంత్రుల పై ఉందని, అలాగే అడవులను రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఒక ఫారెస్ట్ అధికారులే అడవులను రక్షించే దిశగా విధి నిర్వహణలు చేస్తున్నారని వారికి రక్షణగా ప్రభుత్వాలు మంత్రులు ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్లు తోడుండాలని, ప్రభుత్వం మద్దతు ఫారెస్ట్ వాళ్లపై ఉంటే పూర్తి స్థాయిలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తిస్తారని ఎన్జీవో సంస్థల సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ ఫారెస్ట్ అధికారుల పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన సమిష్టి స్వచ్ఛంద సంస్థలు (ఎన్జీవోలు) కొన్ని తీర్మానాలను చేసి రాష్ట్ర అటవీ ఉన్నత అధికారులకు, ప్రభుత్వానికి సిఫారసుచేశారు.

# తోట గంగమ్మ చూపు సజీవం

**వేద న్యూస్, రుద్రూర్:**

రుద్రూర్ గ్రామానికి చెందిన తోట గంగవ్వ అనే మహిళ మృతి చెందినా ఆమె చూపు సజీవంగానే కొనసాగనుంది. ఆమె మృతి చెందిన నేపథ్యంలో ఆమె మనవడు పార్వతి ప్రశాంత్ లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ సభ్యులుగా ఉన్నారు. ఆయన క్లబ్ సభ్యులకు సమాచారం అందించి వారి అమ్మమ్మ నేత్రాలను దానం చేశారు. ఆమె కండ్ల దానంతో ఇద్దరు అంధులకు కళ్లు దానం చేయవచ్చునని మంచి నిర్ణయంతో క్లబ్ సభ్యుల సహకారంతో లయన్స్ క్లబ్స్ వారికి నేత్రాలను దానం చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ వారు మాట్లాడుతూ.. ఇంత మంచి నిర్ణయం తీసుకోవడం ఎంతో గొప్ప విషయమని, చనిపోయిన తరువాత శరీరం కాలీ బుడిదై మట్టిలో కలిసిపోతే పనికొచ్చేది ఏముండదని ఇలా దానం చేస్తే ఇద్దరి అంధులకు కళ్లు ప్రదానం చేసేవాళ్ళం అవుతామని చెప్పారు. లయన్ ప్రశాంత్ సహకారంతో ఇంతటి గొప్ప సేవ చేసినందు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. చనిపోయిన తోట గంగవ్వకు దేవుడు స్వర్గలోకప్రాప్తి కలగాలని కోరుకున్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ కెవి



మోహన్, జిల్లా చైర్మన్ లయన్ శ్యామ్ సుందర్ పహడే, కార్యదర్శి లయన్ గుండూరు ప్రశాంత్ గౌడ్, సభ్యులు లయన్ గాండ్ల మధు పుట్టి సాగర్, లయన్ ఓరికే సతీష్, గుండూరు శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజేశ్వర్, గంధపు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లోకి భారీ చేరికలు

- శేరిలింగంపల్లి నాయకులు బీఆర్ఎస్ వైపు
- కేటీఆర్ సమక్షంలో విమల్‌కుమార్ సహా పలువురు చేరిక

**వేద న్యూస్, హైదరాబాద్ :**

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీలోకి కీలక రాజకీయ చేరికలు చోటుచేసుకున్నాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ విమల్‌కుమార్‌తో పాటు పలు స్థానిక కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఈ చేరికలు అధికారికంగా జరిగాయి. కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన నేతలకు కేటీఆర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికారు. వారితో మాట్లాడిన కేటీఆర్, బీఆర్ఎస్ లక్ష్యాలు, ప్రజాకేంద్రీకృత విధానాలు, అభివృద్ధి ప్రాధాన్యతను వివరించినట్లు సమాచారం. కొత్తగా చేరిన నేతలు పార్టీ కోసం పనిచేసే సంకల్పం వ్యక్తం చేశారు. ఈ చేరికలతో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలం మరింత పెరిగిందని పార్టీ వర్గాలు



భావిస్తున్నాయి. స్థానిక స్థాయిలో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బగా ఈ పరిణామాన్ని పరిశీలిస్తున్న రాజకీయ వర్గాలు, రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు ఉండే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నాయి.

వేద న్యూస్

గురువారం నవంబర్ 20, 2025

# ఏపీ లిక్కర్ స్కాంలో నిందితులకు భారీ ఎదురుదెబ్బ

- డిఫాల్ట్ బెయిల్ రద్దు
- హైకోర్టు కీలక ఉత్తర్వులు
- 26లోగా నిందితులు సరెండర్ అవ్వాలి




**అమరావతి,వేద న్యూస్:**

ఏపీ లిక్కర్ స్కాం కేసులో నిందితులకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు భారీ ఎదురుదెబ్బ ఇచ్చింది. గతంలో ఏసీబీ కోర్టు మంజూరు చేసిన డిఫాల్ట్ బెయిల్‌ను హైకోర్టు రద్దు చేస్తూ కృష్ణమోహన్, ధనుంజయ, గోవిందప్ప ఈ నెల 26వ తేదీలోగా జడ్జి ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోవాలని ఆదేశించింది. అవసరమైతే సాధారణ బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని, వాటిని మెరిట్స్ ఆధారంగా విచారణ జరపాలని ఏసీబీ కోర్టుకు సూచించింది. ప్రస్తుతం ఈ కుంభకోణంపై దర్యాప్తును రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)కు అప్పగించిన విషయం తెలిసిందే. సిట్ దర్యాప్తులో సుమారు రూ.3,500 కోట్ల భారీ కుంభకోణం జరిగినట్లు తేలింది. ఇప్పటికే పలు నిందితులను అదుపులోకి తీసుకోవడంతో పాటు, వారి ఆస్తులను కూడా పెద్ద మొత్తంలో జప్తు చేసింది. తాజాగా వైఎస్సార్‌సీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆస్తులను జప్తు చేసేందుకు ప్రభుత్వ అనుమతిని సిట్ కోరింది. దానిపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వంభాస్కర్ రెడ్డి, మోహిత్ రెడ్డి, హర్షిత్ రెడ్డి పేర్లపై ఉన్న స్థిర, చర ఆస్తులను అటాచ్ చేయడానికి అనుమతి ఇచ్చింది. అదనంగా కేవీఎస్ ఇన్‌ఫ్రా ఎండీ చెవిరెడ్డి లక్ష్మీ పేరిట ఉన్న ఆస్తుల జప్తుకూ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మద్యం కుంభకోణం ద్వారా వచ్చిన డబ్బుతో ఈ ఆస్తులను కొనుగోలు చేశారని, రిజిస్ట్రేషన్ విలువను తక్కువగా చూపించి పెద్ద మొత్తాన్ని లెక్కల్లో చూపకుండా నల్లధనంగా మలిచారని సిట్ నిర్ధారించింది. ఈ ప్రక్రియలో దాదాపు రూ.54.78 కోట్ల నల్లధనంగా మారినట్లు దర్యాప్తులో తేలింది. సిట్ నివేదిక ఆధారంగా అవినీతి నిరోధక చట్టం, క్రిమినల్ చట్టంలోని పలు సెక్షన్ల ప్రకారం ఆస్తులను అటాచ్ చేయాలని సిట్ సిఫార్సు చేసింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తూ విజయవాడ కోర్టులో దరఖాస్తు చేసేందుకు హోం శాఖ ప్రధాన కార్యదర్శి కుమార్ విశ్వజీత్ ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి చర్యలు డీజీపీ పర్యవేక్షణలో కొనసాగనున్నాయి.

# మావోయిస్టు నెట్వర్క్‌పై పోలీసుల దాడి




- 50 మంది మావోయిస్టు కార్యకర్తల అరెస్ట్

**అమరావతి,వేద న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టు నెట్వర్క్‌పై భారీ స్థాయిలో దాడి జరిగింది. రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం సేకరించిన కీలక సమాచారం ఆధారంగా పోలీసు బృందాలు కృష్ణా, ఎలూరు, ఎన్టీఆర్, కాకినాడ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో సమన్వయంతో విస్తృత ఆపరేషన్ చేపట్టాయి. ఈ దాడుల్లో మొత్తం 50 మంది %జూ×% (మావోయిస్టు) కార్యకర్తలను అరెస్ట్ చేసినట్టు అధికారులు వెల్లడించారు. పోలీసుల ప్రకారం, అరెస్టయిన వారిలో చాలా మంది సెంట్రల్ కమిటీ సభ్యుడు మడ్వి హిడ్మాకు దగ్గర సంబంధాలు కలిగి ఉన్నట్లు విచారణలో బయటపడింది. ఈ నెట్వర్క్ ప్రాంతాల్లో మావోయిస్టు కార్యకలాపాలు, రిక్రూట్మెంట్, లాజిస్టిక్స్‌కు మద్దతు ఇస్తున్న వ్యక్తులను గుర్తించేందుకు ఇంటెలిజెన్స్ శాఖ ప్రత్యేక నిఘా వేగవంతం చేసినట్టు తెలుస్తోంది. హిడ్మా ఆదేశాల మేరకు పనిచేసే కోర్ గ్రూప్‌పై కూడా పోలీసులు దృష్టి సారించినట్టు సమాచారం. ఈ ఆపరేషన్‌లో స్థానిక పోలీసు బృందాలు, గ్రేహౌండ్స్ దళాలు, ఇంటెలిజెన్స్ విభాగం కలిసి పనిచేశాయి. మావోయిస్టులు వినియోగించే సేఫ్ హౌసులు, సంపర్క పాయింట్లు, అండర్‌గ్రౌండ్ నెట్‌వర్క్‌లను గుర్తించేందుకు గత కొన్ని వారాలుగా గూఢచారి సమాచారాన్ని విశ్లేషించినట్టు అధికారులు తెలిపారు. సర్వైలెన్స్ ఆధారంగా అనేక ప్రాంతాల్లో ఒకేసారి దాడులు జరపడం వలన పెద్ద సంఖ్యలో నెట్వర్క్ బహిర్గతమైందని చెప్పారు. పట్టుబడ్డ మావోయిస్టు అనుచరుల వద్ద నుంచి కమ్యూనికేషన్ పరికరాలు, మావోయిజం ప్రచార సామగ్రి, కొన్ని ప్రాంతాల మ్యాపులు, ఆర్థిక లావాదేవీల వివరాలు స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు వెల్లడించారు. వీరి విచారణలో హిడ్మా కార్యకలాపాలకు సంబంధించిన మరిన్ని వివరాలు బయటపడే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. పోలీసుల చర్య మావోయిస్టు నెట్వర్క్‌కు తీవ్ర దెబ్బగా భావిస్తున్నారు. గత కొంతకాలంగా తీరప్రాంత జిల్లాల్లో మావోయిస్టు పునరుద్ధరణ ప్రయత్నాలపై ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తుండగా, ఈ ఆపరేషన్ ఆ నెట్వర్క్‌ను గణనీయంగా బలహీనపరిచినట్టు తెలుస్తోంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# పెట్టుబడుల పేరుతో మోసం జరుగుతోంది షర్మిల విమర్శ

- 11 ఏళ్ల పెట్టుబడుల ఒప్పందాలు భూమిపైకి రాలేదని ఆరోపణ
- చంద్రబాబు - జగన్ ప్రభుత్వాల సంఖ్యలపై షర్మిల ప్రశ్నలు


**అమరావతి,వేద న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాల పేరుతో 11 ఏళ్లుగా ప్రజలను తప్పుదారి పట్టించారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా మండిపడ్డారు. పెట్టుబడులు వచ్చాయి, ఉద్యోగాలు కల్పించాం అని చెప్పిన పాత ప్రభుత్వాల హామీలు వాస్తవానికి ప్రతిబింబించలేదని ఆమె పేర్కొన్నారు.2014 నుండి 2019 మధ్య 1761 ఒప్పందాలు కుదిరాయని, 19 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని, 30 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని చంద్రబాబు చెప్పినా, కనీసం పదిలో ఒక్కటి అయినా భూమిపై నిలబడలేదని షర్మిల ప్రశ్నించారు. “పెట్టుబడులు ఎక్కడ? పరిశ్రమలు ఎక్కడ? ఉద్యోగాలు ఎంతమందికి ఇచ్చారు?” అని ఆమె నిలదీశారు.అదేవిధంగా, 2023లో విశాఖలో జరిగిన పెట్టుబడి సదస్సులో 387 ఒప్పందాలు, 13 లక్షల కోట్ల పెట్టుబడులు, 6 లక్షల ఉద్యోగాలు ఇస్తామని జగన్ ప్రకటించినా, వాస్తవంగా ఏ ఒక్క పెద్ద ప్రయోజనం ప్రజలకు అందలేదని షర్మిల విమర్శించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదు ఏళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని చెప్పడం కూడా సంఖ్యల ఆటపట్టించడం మాత్రమేనని ఆమె వ్యాఖ్యానించారు.సదస్సులు పెట్టినా%ొ% సంతకాలు చేసినా పరిశ్రమలు మాత్రం భూమిపై కనిపించలేదని షర్మిల మండిపడ్డారు. పెట్టుబడుల పేరుతో ఆహా - ఓహో ప్రచారం తప్పా ప్రజలకు లబ్ది లేదని ఆమె స్పష్టం చేశారు.తాజాగా విశాఖలో ప్రకటించిన కొత్త ఒప్పందాలపై కూడా షర్మిల ప్రశ్నలు లేవనెత్తారు. 613 ఒప్పందాలు, 13 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.31 లక్షల ఉద్యోగాల మాటలు ప్రజలు నమ్మలేరని ఆమె అన్నారు. “ఈ సంఖ్యలు ఎప్పుడు నిజమవుతాయి? ఎక్కడ పరిశ్రమలు వస్తాయి? ఎప్పుడు ఉద్యోగాలు ఇస్తారు?” అని సీఎం చంద్రబాబును ఆమె ప్రత్యక్షంగా ప్రశ్నించారు.చిత్తశుద్ధి నిరూపించుకోవాలంటే ప్రత్యేక పత్రంపై పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాల సంఖ్యలు రాసి సంతకం పెట్టాలని షర్మిల సూచించారు. సదస్సులు కాకుండా నిజమైన పరిశ్రమలు ఏ ప్రాంతంలో ఏర్పడతాయో, ఎంత కాలంలో ప్రారంభమవుతాయో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రజల జీవితాల్లో కనిపించాలంటే పారదర్శకత, నిజాయితీ, అమలు ముఖ్యమని షర్మిల మరోసారి హితవు పలికారు.




# ద్రావిడ విశ్వవిద్యాలయం విద్యార్థులతో నారా భువనేశ్వరి సాన్నిహిత్యం

**కుప్పం, వేద న్యూస్:**



ద్రావిడ విశ్వవిద్యాలయం విద్యార్థులతో మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి సాక్షాత్కారం సాన్నిహిత్యపూర్వకంగా జరిగింది. విద్యార్థుల్లో కనిపించిన ఉత్సాహం, వారి అభ్యాసపట్ల నిబద్ధత తనకున్న విద్యార్థి దశను గుర్తు చేసిందని ఆమె పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతున్న యువతను చూసి సంతోషం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయ ఉపకార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో విద్యార్థులు, అధ్యాపకులు భువనేశ్వరికు ఆత్మీయంగా స్వాగతం పలికారు. ద్రావిడ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎం. దొరస్వామి, సిబ్బంది ఆమెను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు తెలియజేశారు. విద్యార్థులతో ఆత్మీయ మట్లాడుతూ వారి అభిరుచులు, వారి లక్ష్యాలను భువనేశ్వరి తెలుసుకున్నారు. ఇంకా ఒక పేరాలో విద్యార్థుల ప్రతిభ రాష్ట్ర అభివృద్ధికి మూలస్తంభమని భువనేశ్వరి అభిప్రాయపడ్డారు. తాజాగా విద్యా రంగంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించడమే కాక, వాటిని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతిభను అభివృద్ధి చేసుకునే దిశగా ప్రతి రోజూ పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. చివరి పేరాలో విద్యార్థులు తమ ఆశయాలను సాకారం చేసుకుని సమాజానికి సేవ చేయాలని భువనేశ్వరి ఆకాంక్షించారు.

## వెంకటేశ్వర ఆలయానికి రెండో ప్రాకార

# నిర్మాణానికి టీటీడీ గ్రీన్ సిగ్నల్

- ఈ నెల 27న భూమి పూజ
- తిరుమల శైలిలో గోపురాల నిర్మాణం
- ఆలయ ప్రాంగణంలో అదనపు నిర్మాణాల



**అమరావతి,వేద న్యూస్ :**

అమరావతి వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కీలక నిర్ణయం తీసుకుంది తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ). వెంకటపాలెంలో నిర్మాణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఆలయానికి రెండో ప్రాకారం నిర్మాణాన్ని టీటీడీ ఆమోదించింది. ఈ నెల 27న ఉదయం 10:55 గంటల నుంచి 11:30 గంటల మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేత భూమిపూజ జరగనుంది. ఆలయ నిర్మాణం పూర్తి స్థాయిలో తిరుమల శైలిని ప్రతిబింబించేలా రూపుదిద్దుకోనుంది. పశ్చిమం, ఉత్తరం, దక్షిణ దిక్కుల్లో ఐదు అంతస్తుల వైయు గోపురాలు నిర్మించనున్నారు. తూర్పు దిక్కులో ఏడు అంతస్తుల మహా రాజగోపురం నిర్మాణం చేపట్టబోతోంది. ఈ గోపురాలు ఆలయానికి ఆధ్యాత్మిక, శిల్పకళా వైభవాన్ని పెంచనున్నాయి.రెండో ప్రాకార ప్రాంగణంలో మరికొన్ని అదనపు నిర్మాణాలు కూడా ఉండనున్నాయి. హనుమాన్ ఆలయం, ఉత్సవ మండపం, మహారాజగోపురానికి ఎదురుగా కొలను (కొనేరును) నిర్మించేందుకు టీటీడీ నిర్ణయం తీసుకుంది. ఆలయాన్ని సందర్శించే భక్తులకు ఈ నిర్మాణాలు మరింత సౌకర్యం, ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించనున్నాయి. వెంకటపాలెంలో నిర్మాణం జరుగుతున్న ఈ ఆలయం అమరావతి ప్రాంతానికి ఒక ప్రధాన ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని అధికారులు భావిస్తున్నారు. టీటీడీ చేపడుతున్న ఈ పనులు ప్రాంత అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల పెరుగుదలకు తోడ్పడనున్నాయి.

# శతజయంతి వేడుకల్లో ఆధ్యాత్మిక సమన్వయంతో లోకేశ్

- పుట్టపర్తిలో ఆధ్యాత్మిక వాతావరణం
- ప్రధాని, ప్రముఖుల సమక్షంలో ఘన కార్యక్రమం

**పుట్టపర్తి, వేద న్యూస్ :**




భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు పుట్టపర్తిలో భక్తిశ్రద్ధల మధ్య అతి వైభవంగా జరుగుతున్నాయి. దేశం నలుమూలల నుంచి వచ్చిన వేలాది భక్తులు ఈ పవిత్ర సంద ర్భంలో పాల్గొంటూ ఆధ్యాత్మికతతో నిండిన వాతావరణాన్ని సృష్టించారు. ఈ వేడుకల్లో మంత్రి నారా లోకేశ్ పాల్గొని భక్తులతో కలిసి కార్యక్రమా లను వీక్షించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజ రైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షం ఈ శతజయంతి ఉత్సవాలకు మరింత గౌర వాన్ని తీసుకొచ్చింది. ఇదే వేదికపై భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, నటి ఐశ్వర్య రాయ్ పాల్గొని ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భక్తులు, ప్రముఖుల సమక్షంలో పుట్టపర్తి పట్టణం ఆధ్యాత్మిక శక్తితో నిండిపోయింది. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, భగవాన్ సత్య సాయి బాబా బోధించిన సందేశం సమాజానికే మార్గదర్శకమని వ్యాఖ్యానించారు. ప్రేమ, సేవ, మానవత అనే మూడు సూత్రాలు ప్రపంచాన్ని మంచి దిశగా నడిపిస్తాయని అన్నారు. యువత ఈ విలువలను ఆచరణలో పెట్టి సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు, సేవా కార్యక్రమాలను లోకేశ్ పర్యవేక్షించారు. భక్తులతో మాట్లాడి వారి అనుభూ తులను తెలుసుకున్నారు. శతజయంతి ఉత్సవాలు భగవాన్ బోధనలను మరింత బలంగా గుర్తు చేస్తాయని, ఆ సందేశం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని లోకేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# గంజాయి విక్రయ కేసులో ఇద్దరు అరెస్టు

**తాండూర్ వేద న్యూస్:**




మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం మాదారం పోలీస్ స్టేషన్ పరిధి లో గంజాయి విక్రయి స్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినామని తాండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేవయ్య తెలిపారు .గోలేటి ప్రాంతానికి చెందిన అడ్డూరి జగన్, జంగంపల్లి ప్రశాంత్ అనే ఇద్దరు యువకులు మాదారం వన్ ఇంక్లైన్ సమీపంలో గంజాయి తీసుకు వస్తున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. వెంటనే మాదారం ఎస్సై సౌజన్య సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి ఆ ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా వారి నుంచి 120 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొన్నామని వివరించారు.ఇద్దరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని వెల్లడించారు. ఎక్కడైనా గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందితే వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని సీఐ తెలిపారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073

# కార్తీ ‘అన్న గారు వస్తారు’

## – తమళ నటుడి ‘వా వాతియార్‌కు’ తెలుగు పేరు ఖరారు..

**వేద న్యూస్, డెస్క్:**



కోలీవుడ్‌లో తానేంటో నిరూపించుకున్న నటుల్లో కార్తీ ఒకరు. తమిళంతో పాటు తెలుగులో కూడా మంచి అభిమాన వర్గం ఉన్న ఈ నటుడు ప్రస్తుతం నటిస్తున్న చిత్రం వా వాతియార్. ఈ చిత్రానికి నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తుండగా, స్టూడియో గ్రీన్ పతాకంపై కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మాణం చేస్తున్నారు. ఉప్పెన చిత్రంతో గుర్తింపు పొందిన కృతి శెట్టి ఇందులో కథానాయికగా నటిస్తోంది. సత్యరాజ్, రాజ్‌కిరణ్, జీఎం సుందర్ తదితరులు కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. ఈ చిత్రాన్ని డిసెంబరులో తమిళంతో పాటు తెలుగులో కూడా విడుదల చేయేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. విడుదల తేదీపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. తెలుగులో కార్తీ సినిమాలకు ఎప్పటిలాగే మంచి మార్కెట్ ఉండటంతో, ఈ చిత్రం కూడా భారీగా ఆకట్టుకుంటుందనే అంచనాలు వినిపిస్తున్నాయి. ఇక తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్‌ను స్టూడియో గ్రీన్ ప్రకటించింది. వా వాతియార్‌కు తెలుగులో “అన్నగారు వస్తారు” అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఇదే సమయంలో విడుదల చేసిన కార్తీ కొత్త పోస్టర్ నెట్టింట దుమ్మురేపుతోంది. ఖాకీ చొక్కా, ఎర్రని స్టైలిష్ కళ్లజోడుతో రూపొదించిన ఈ లుక్ అభిమానుల్లో భారీ హైప్‌ను క్రియేట్ చేసింది. చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తుండగా, యాక్షన్, భావోద్వేగాలకు పెద్ద పీట వేసిన కథతో ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని చిత్రబృందం విశ్వాసం వ్యక్తం చేస్తోంది. ఇదిలా ఉంటే, కార్తీ కెరీర్‌లో సూపర్ హిట్‌గా నిలిచిన ఆవారా చిత్రం ఈ నెల 22న తెలుగులో మళ్లీ విడుదల కానుండటం మరో ప్రత్యేకతగా నిలుస్తోంది.

# నా నిర్ణయం ముఖ్యం

## – దీపికా పదుకొనే కీలక వ్యాఖ్యలు

**వేద న్యూస్, డెస్క్:**



బాలీవుడ్‌లో అగ్రశ్రేణి నటీమణులలో ఒకరైన దీపికపదుకొనే ఇటీవల వరుసగా రెండు భారీ చిత్రాలకు నో చెప్పిన విషయం అందరికీ తెలిసిందే. ఇప్పటికే ప్రభాస్‌తో వచ్చిన కల్కి 2898 ఏడీ చిత్రంలో కీలక పాత్ర పోషించిన ఆమె, ఈ చిత్ర సీక్వెల్‌కు కూడా ఆహ్వానం అందుకున్నా తిరస్కరించింది. అలాగే దర్శకుడు సందీప్ రెడ్డి వంగా, హీరో ప్రభాస్ కాంబినేషన్‌లో రూపొందనున్న స్పిరిట్ చిత్రంలో ఆమెను హీరోయిన్‌గా పరిశీలించినప్పటికీ, దీనిని కూడా చేయబోనని చెప్పింది. ఈ రెండు చిత్రాలు అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న నేపథ్యంలో, దీపిక తీసుకున్న నిర్ణయం సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. డబ్బు కోసమా? తేదీలు కలపలేకపోయిందా? అనే ప్రశ్నలు వినిపిస్తున్న వేళ, దీపిక తాజాగా స్పందించింది. తాను ఏ చిత్రాన్ని చేయాలనుకుంటానో, చేయకూ దదనుకుంటానో నిర్ణయించుకునే సమయంలో బడ్జెట్ లేదా వసూళ్లు అసలు ప్రమాణాలే కాదని స్పష్టం చేసింది. తనకు ఆరోగ్యకరమైన పని వాతావరణం అత్యంత ముఖ్యమని, ప్రతిదినం ఎనిమిది గంటల కంటే ఎక్కువ పని చేయడానికి ఇష్టపడనని తెలిపింది. కొన్నిసార్లు భారీ పారితోషికం ఆఫర్ చేసినా కూడా, మనసుకు నచ్చకపోతే ఆ సినిమా చేయడం సరైన నిర్ణయం కాదని అభిప్రాయపడింది. పని చేసే స్థలం, కథ, తన పాత్ర..ఇవే నిర్ణయాత్మక అంశాలని స్పష్టం చేసింది.దీపిక చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతూ, సినీ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. ఆమె నిర్ణయాలను అభిమానులు, నెటిజన్లు వివిధ కోణాల్లో విశ్లేషిస్తున్నారు.

# జ్ఞాపకాల సందడి - ‘అమృతం’కి 24 ఏండ్లు

**వేద న్యూస్, డెస్క్:**




తెలుగు టెలివిజన్ ప్రపంచంలో కొత్త అధ్యాయాన్ని రాసి, సిట్‌కామ్‌లకు కొత్త నిర్వచనం ఇచ్చిన ‘అమృతం’ ప్రసారం ప్రారంభమై నేటితో సరిగ్గా 24 ఏండ్లు పూర్తయ్యాయి. దేశీయ టీవీ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన హాస్య ధారావాహికలలో ఒకటైన ఈ సీరియల్ ఇప్పటికీ ప్రేక్షకుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచి ఉండడం విశేషం. ఈ సందర్భంగా సోషల్ మీడియా అంతా ‘అమృతం’ జ్ఞాపకాలను తలుచుకుంటూ అభిమానుల పోస్టులతో కిక్కిరిసిపోయింది. 2001 నవంబర్ 18న జెమిని టీవీపై తొలి ఎపిసోడ్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ‘అమృతం’ 2007 నవంబర్ 18 వరకు ఆరు సంవత్సరాలపాటు అభ్యంతరంలేకుండా ప్రసారమైంది. మొత్తం 313 ఎపిసోడ్‌లు ప్రసారమైన ఈ సిట్‌కామ్ ప్రతివారం కుటుంబ సభ్యులందరినీ టీవీ ముందుకు కూర్చోబెట్టి కడుపుబ్బ నవ్వించిన హాస్యరాజ్యాన్ని నెలకొల్పింది. ముఖ్యంగా మధ్యతరగతి జీవితం, దానిలోని చిన్న చిన్న ఇబ్బందులు, అప్పు - ఆదాయాల మధ్య సతమతమయ్యే రోజువారీ సన్నివేశాలు అన్నీ హాస్యం ముసుగులో అద్దం పట్టడం ఈ సీరియల్ ప్రత్యేకత. ఈ ధారావాహికకు సృజనశీలుడైన గుణ్ణం గంగరాజు కథ, రచన, నిర్మాణ బాధ్యతలు చేపట్టి తెలుగు ప్రేక్షకులకు వెరైటీ హాస్యాన్ని అందించారు. కాలక్రమేణా అమృతం పాత్రలో శివాజీ రాజా, అనంతరం నరేష్, దాని తరువాత హర్షవర్ధన్ నటించి గుర్తింపు పొందారు. అంజి పాత్రలో గుండు హనుమంతురావు ఆహ్లాదకరమైన హాస్యాన్ని పంచగా%ౌ% సర్వం పాత్రలో వాసు ఇంటూరి తన ప్రత్యేక శైలి హావభావాలతో నవ్వులు పంచాడు. అప్పాజీ పాత్రలో శివన్నారాయణ నరిపెద్ది మరపురాని నటన కనబరిచి ధారావాహికకు మరింత ప్రాణం పోశాడు.‘అమృతం’ ఎపిసోడ్‌లు నేటికీ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో విపరీతమైన వీక్షణలు సాధిస్తున్నాయి. అప్పట్లో చిన్న బడ్జెట్‌తో రూపొందించిన ఈ సిట్‌కామ్ తన కథ, పాత్రలు, పాత్రల మధ్య కెమిస్ట్రీ, హాస్య టైమింగ్‌తో తెలుగు కుటుంబాల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. అదే కారణంగా నేడు కూడా ఈ సీరియల్ జ్ఞాపకాలు సోషల్ మీడియాలో పునర్జీవం పొందుతూ, “మళ్లీ ఇలాంటి సీరియల్ వస్తే బాగుంటుంది” అని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# స్టార్క్ టీం రెడీ.. - పర్థ్‌లో తొలి యాషెస్ మ్యాచ్‌కు సన్నద్ధం



**వేద న్యూస్, డెస్క్:**

యాషెస్ సిరీస్ మొదలుకు మూడ్రోజులు మాత్రమే ఉండగా ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ జట్టు వేగదళంపై పూర్తి నమ్మకం వ్యక్తం చేశాడు. పర్థ్‌లో జరిగే తొలి టెస్టుకు తన బృందం పూర్తిగా సిద్ధంగా ఉందని, ప్రత్యేకంగా పేస్ బౌలింగ్ విభాగం మ్యాచ్‌ను మార్చే స్థాయిలో ఉందని స్టార్క్ వెల్లడించాడు. ఇంగ్లాండ్ ఆగ్రేసివ్ బ్యాటింగ్ శైలికి (బాజ్‌బాల్) ఎదుర్కోవడానికి ఆస్ట్రేలియా బౌలర్లు తగిన ప్రణాళికలతో ఉన్నారని ఆయన తెలిపారు. పర్థ్ పిచ్ సహజంగానే వేగం, బౌన్స్‌కు ప్రసిద్ధి కావడంతో ఈ మ్యాచ్‌లో పేసర్ల ప్రభావం మరింత పెరగనుందని స్టార్క్ అన్నారు. “ఇక్కడి పరిస్థితులను బాగా తెలుసు. కొత్త బంతితోనే కాకుండా, పాత బంతితో కూడా మేము దూకుడుగా దాడి చేస్తాం” అని స్పష్టం చేశాడు. ప్యాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, లాన్స్ మోరిస్‌లతో కలిసి ఆస్ట్రేలియా పేస్ యూనిట్ అత్యంత బలంగా ఉందని స్టార్క్ అభిప్రాయపడాడు. “మా ముగ్గురి అనుభవం, వేగం, బౌలింగ్ లెంగ్త్‌లలో ఉండే వైవిధ్యం.. ఇవన్నీ కలిసి జట్టుకు పెద్ద బలం. ఇంగ్లాండ్ ఎంత దూకుడుగా ఆడినా, మా బౌలర్లు ప్లాన్ మేరకు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారు” అంటూ ధైర్యంగా అన్నాడు. పైగా పర్థ్ వాతావరణం, గడ్డి ఉన్న వికెట్..ఈ రెండూ మొదటి టెస్టులో పేసర్లకు అనుకూలంగా ఉండొచ్చని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్టార్క్ వ్యాఖ్యలు అభిమానుల్లో, ఆస్ట్రేలియా క్రికెట్ వర్గాల్లో మంచి ఆశలను రేకెత్తిస్తున్నాయి. యాషెస్ తొలి పోరు పర్థ్‌లో ఈ వారం ప్రారంభమవుతుంది. రెండు జట్లూ మానసికంగా, రణతంత్ర పరంగా పూర్తిగా సిద్ధంగా ఉన్నాయని వర్గాలు చెబుతున్నాయి

# ఇందిరా గాంధీ జయంతి ప్రత్యేక

- దేశ నిర్మాణంలో అమోఘ నాయకత్వం
- సామాజిక న్యాయానికి సాహసోపేత నిర్ణయాలు
- సంక్షోభాలను సమర్థంగా ఎదుర్కొన్న ఉక్కుమనిషి

**వేద న్యూస్ డెస్క్:**

స్వతంత్ర భారత దేశ చరిత్రలో అమరమైన ముద్ర వేసిన నాయకురాలు, ఉక్కుమహిళగా పేరు తెచ్చుకున్న భారతరత్న ఇందిరా గాంధీ జయంతి దేశవ్యాప్తంగా స్ఫూర్తిదినంగా సాగుతోంది. గమనించిన ప్రతిభా ప్రకాశం, అమలైన సంకల్పబలం, దేశ సమగ్రత కోసం తీసుకున్న కీలక నిర్ణయాలు ఇవన్నీ ఆమెను ప్రపంచ వేదికపై ప్రత్యేక స్థానంలో నిలబెట్టాయి. పేదల సంక్షేమానికి, మహిళా సాధికారతకు, భారతదేశ ఆర్థిక, రక్షణ బలపాటుకు ఆమె చూపిన దూరదృష్టి ఇప్పటికీ రాజకీయ చరిత్రలో దిక్సూచిగా నిలుస్తుంది. ఇందిరా గాంధీ నాయకత్వం దేశం ఎదుర్కొన్న అత్యంత క్లిష్టమైన కాలాలకు మార్గదర్శకంగా నిలిచింది. ఆర్థిక సంక్షోభం, బాహ్య బెదిరింపులు, అంతర్గత అశాంతి ఏ సమస్య వచ్చినా దాన్ని దేశ ప్రయోజనాల కంటే పైకి పెట్టలేదు. “గర??¯ హటావో” అన్న నినాదంతో పేదల సంక్షేమానికి ఆమె ప్రారంభించిన సామాజిక ఆర్థిక సంస్కరణలు ప్రజల జీవితాల్లో నిజమైన మార్పును తీసుకువచ్చాయి. ముఖ్యంగా బ్యాంకుల జాతీయీకరణ నిర్ణయం కోట్లాది ప్రజలకు రుణాలు, సేవలు అందించేలా చేసింది. దేశ భూభాగం, సమగ్రత దెబ్బతినే పరిస్థితుల్లో కూడా వెనుకడుగు వేయని ధైర్యం ఇందిరాగాంధీదే. 1971 భారత -పాకిస్థాన్ యుద్ధంలో ఆమె తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాలు బంగ్లాదేశ్ పుట్టుకకు కారణమయ్యాయి. ఆ యుద్ధ విజయం ప్రపంచ రాజకీయ పటంలో భారతదేశాన్ని అగ్రశ్రేణి దేశాల సరసన నిలబెట్టింది. ఆ సంక్షోభ సమయంలో ఆమె ప్రదర్శించిన ధీశాలి నాయకత్వాన్ని ప్రపంచం నేడు కూడా గౌరవంతో గుర్తుచేసుకుంటోంది.

మహిళా సాధికారత, విద్య విస్తరణ, సాంకేతికాభివృద్ధి వంటి రంగాల్లో కూడా ఇందిరా గాంధీ చేసిన పనులు గణనీయమైనవి. యువతలో శాస్త్ర సాంకేతికాలపై ఆసక్తి పెంచేందుకు ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టడం, పర్యావరణ పరిరక్షణపై ముందు చూపుతో చర్యలు తీసుకోవడం, ప్రపంచ వేదికపై భారతదేశం తరఫున ధైర్యంగా స్వరం వినిపించడం ఆమె దార్శనికతకు నిదర్శనం. ప్రపంచ దేశాధిపతుల మధ్య ఆమెకు ఉన్న గౌరవం భారతదేశ ప్రతిష్ఠను పెంచింది. గ్రామీణాభివృద్ధి మరియు వ్యవసాయ రంగంలో ఆమె తీసుకున్న నిర్ణయాలు కూడా ముఖ్యమైన మైలురాళ్లు. పచ్చి విప్లవం ద్వారా భారతదేశాన్ని ఆహార వైపరీత్యం నుంచి బయటకు తీయడానికి అవసరమైన బలమైన ప్రణాళికలను అమలు చేసింది. రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నో పథకాలు ప్రవేశపెట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో పేదల కోసం ఇండ్ల నిర్మాణం, జీవనోపాధి అవకాశాలు వంటి అంశాలు ఆమె భవిష్యత్ దృష్టిని ప్రతిబింబించాయి. జాతీయ సమైక్యత, ధార్మిక సామరస్యానికి ఇందిరాగాంధీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారు. విభిన్న మతాలు, సంస్కృతులు, భాషలు కలిసిన భారత సమాజంలో ఐక్యతను కాపాడటానికి ఆమె ప్రాధాన్యత ఇచ్చింది. దేశ భద్రతను కాపాడటం కోసం వ్యవస్థలను బలపరిచిన ఆమె కఠిన నిర్ణయాలు అప్పట్లో విమర్శలు ఎదుర్కొన్నా, తర్వాత కాలంలో వాటి ప్రాముఖ్యత స్పష్టమైంది. దేశం, ప్రజలు, పేదలు ఇవే ఆమె రాజకీయాల కేంద్రబిందువులు.

ఇప్పటికీ కోట్లాది భారతీయుల హృదయాల్లో నిలిచిపోయిన ఈ ఉక్కుమహిళ భారతీయ ప్రజాస్వామ్యానికి అందించిన సేవలు అపారమైనవి. ఆమె చూపిన మార్గదర్శకత్వం, ధైర్యం, దృఢనిశ్చయం, ప్రజల పట్ల ప్రేమ ఇవన్నీ భవిష్యత్ తరాలకు స్ఫూర్తి స్రవంతులు. దేశం ఎదుర్కొంటున్న అనేక సవాళ్ల మధ్య ఆమె చూపిన సంకల్పబలం నేటి నాయకత్వానికి కూడా పాఠం చెబుతోంది. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా, ఆమె స్ఫూర్తిని స్మరించుకోవడం అంటే పేదల మేలు కోసం, దేశ సమగ్రత కోసం, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేయాలనే సంకల్పాన్ని పునరుద్ధరించుకోవడం. ప్రజల అభ్యున్నతి, దేశ అభివృద్ధి, సామాజిక సమానత ఇవే ఆమె కలల భారతదేశం. ఆ కలను సాకారం చేయడం మనందరి బాధ్యత.

# బ్యాంకులకు ట్రాయ్ కీలక ఆదేశాలు

## – ఇక కొత్త సిరీస్‌తోనే కాల్స్

**వేద న్యూస్ డెస్క్:**




దేశవ్యాప్తంగా వినియోగదారులకు బ్యాంకుల పేరిట వస్తున్న సందిగ్ధ కాల్స్, మోసపూరిత ప్రయత్నాలు పెరిగిపోతున్న నేపథ్యంలో టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్ కీలక సంస్కరణలను అమలు చేయాలని నిర్ణయించింది. ఇకపై దేశంలోని అన్ని బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, కస్టమర్లకు చేసే కాల్స్ కోసం ఒకే ప్రత్యేక సిరీస్ నంబర్లను తప్పనిసరిగా ఉపయోగించాలి అని తాజా ఆదేశాలు జారీ చేసింది. బ్యాంకుల నుంచి వచ్చేవాటిలా కనిపించే నకిలీ కాల్స్ ప్రజలకు పెద్ద తలనొప్పిగా మారాయి. ఓటీపీలు, ఖాతా వివరాలు అడిగి మోసం చేసే సంఘటనలు రోజురోజుకూ పెరుగుతుండటంతో, అసలు బ్యాంక్ నుంచి వచ్చిన కాల్%–%నకిలీ కాల్ మధ్య తేడా గుర్తించడం చాలా కష్టమైంది. ఈ పరిస్థితిని మార్చేందుకు ట్రాయ్ ఏకీకృత నంబర్ సిరీస్‌ను ప్రవేశపెట్టింది. కస్టమర్‌కు కాల్ వచ్చిన క్షణంలోనే “ఇది బ్యాంక్ నుంచే వచ్చిన అసలు కాల్” అని స్పష్టంగా గుర్తించే విధంగా ఈ నెంబర్ వ్యవస్థ రూపుదిద్దుకుంది. అధికారుల ప్రకారం, ఈ ప్రత్యేక సిరీస్‌తో వచ్చే కాల్స్ ద్వారా మాత్రమే బ్యాంకులు రిజిస్ట్రేషన్ ధృవీకరణలు, అప్డేట్లు, లోన్ సమాచారం, కార్డ్ రిమైండర్లు, వివరాలు వంటి అంశాలను తెలియజేయాలి. అంతేకాదు, కస్టమర్లతో మాట్లా డే ప్రతి కాల్ రికార్డుగా నిలిచేలా కొత్త సిస్టమ్‌లో ప్రత్యేక డిజిటల్ ట్రాకింగ్ కూడా అమలులోకి రానుంది. బ్యాంకులు ఈ కొత్త వ్యవస్థకు మార్చుకోవడానికి ట్రాయ్ నిర్దిష్ట గడువు కూడా ఇచ్చింది. నిర్ణీత సమయానికి మార్పులు చేపట్టనట్లయితే, సంబంధిత బ్యాంకులకు భారీ ఆర్థిక జరిమానాలు విధించనున్నట్లు స్పష్టంగా హెచ్చరించింది. దేశంలోని ప్రధాన బ్యాంకులు ఇప్పటికే ఈ సిస్టమ్ అమలుకు సంబంధించిన ప్రక్రియలను ప్రారంభించాయి. ఈ నిర్ణయం వల్ల వినియోగదారుల్లో భద్రతాభావం పెరుగుతుందని, మోసపూరిత కాల్స్ సంఖ్య గణనీయంగా తగ్గుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. బ్యాంకింగ్ వ్యవస్థలో టెలికం ఆధారిత కమ్యూనికేషన్ పారదర్శకత పెరగడం, ప్రజలు నిజమైన కాల్‌ని గుర్తించడం సులభమవడం వంటి ప్రయోజనాలు ఉంటాయని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. వినియోగదారుల భద్రతను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ నిర్ణయం బ్యాంకింగ్ రంగంలో ఒక ముఖ్యమైన మలుపుగా నిలిచే అవకాశాలున్నాయి.

# భారత ఐఫోన్ యూజర్లకు శుభవార్త..


**వేద న్యూస్ డెస్క్:**



భారతీయ ఐఫోన్ యూజర్లకు అదిరే వార్త. టెక్ దిగ్గజం యాపిల్ తమ వినియోగదారులకు అందుబాటు ధరలో కొత్త యాపిల్ కేర్ ప్లస్ కవరేజీ అందుబాటులోకి తీసుకొచ్చింది. రూ.799కే రెండు సంవత్సరాలపాటు ఫోన్లకు సురక్షితమైన రక్షణ పొందవచ్చు. ఐఫోన్ 13 నుంచి ఐఫోన్ 17 వరకు, అలాగే ఐఫోన్ ఎస్‌ఈలకు కూడా ఈ కవరేజీ వర్తిస్తుంది. యాపిల్ కేర్ ప్లస్ ద్వారా ఫోన్ పోగొట్టిపోతే లేదా చోరీకి గురైతే ఏడాదికి రెండు సార్లు రిపేర్ పొందవచ్చు. సాధారణంగా ఒక సంవత్సరం హార్డ్‌వేర్ వారంటీ మాత్రమే లభించగా, వినియోగదారులు కొత్త ఐఫోన్ కొనుగోలు చేసిన వెంటనే లేదా 60 రోజుల లోపు యాపిల్ కేర్ ప్లస్‌ను సబ్‌స్క్రైబ్ చేసుకోవచ్చు.

# ‘జాజికాయ’ ట్రెండింగ్

## – థమన్ బీట్‌లకు బాలయ్య-సంయుక్త మాస్ ఎనర్జీ స్టెప్పులు




**వేద న్యూస్, డెస్క్:**

బోయపాటి శ్రీను – బాలకృష్ణ కాంబినేషన్ అంటే మాస్‌కు పండుగ. ఈ జంట తిరిగి తెరపైకి వస్తుండటంతో ‘అఖండ 2’పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మొదటి భాగం బ్లాక్‌బస్టర్ అవ్వటంతో, సీక్వెల్ ఏ స్థాయిలో ఉండబోతుందన్న ఆసక్తి మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో చిత్రబృందం ప్రేక్షకుల ఊహలను రెట్టింపు చేసేలా మాస్ సాంగ్ ‘జాజికాయ జాజికాయ’ను గ్రాండ్‌గా విడుదల చేసింది. సాంగ్ విడుదలైన కొద్ది నిమిషాల్లోనే యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లోకి దూసుకెళ్లింది. థమన్ అందించిన దూకుడు బీట్‌లు, కాసర్ల శ్యామ్ రాసిన శక్తిమంతమైన సాహిత్యం, బ్రిజేష్ శాండిల్య – శ్రేయా ఘోషల్ జంటగా పాడిన ఎనర్జిటిక్ వాయిస్ ఈ సాంగ్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చాయి. బాలయ్యకు సరిగ్గా సరిపోయే మాస్ రీతులు, బోయపాటి ముద్ర వేసిన పవర్ స్క్రీన్ ప్రెజెంటేషన్ ఈ పాటలో స్పష్టంగా కనిపిస్తోంది. సెట్ డిజైన్స్, బాలకృష్ణ స్టైలైజ్డ్ లుక్, మాస్ డ్యాన్స్ మూవ్స్– ప్రతీ ఫ్రేమ్‌లోనూ బోయపాటి బాలయ్య కాంబినేషన్ శక్తి కనిపిస్తోందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. “ఇదే అసలు మాస్ హెవీ డోస్”, “బాలయ్య లెవెల్ వేరు” అంటూ అభిమానులు సోషల్ మీడియాలో రియాక్షన్లు షేర్ చేస్తున్నారు. ఇక చిత్రబృందం విడుదల చేసిన ఈ పాటతో సినిమా ప్రమోషన్స్ మరింత వేగం పట్టాయి. మొదటి భాగం స్థాయికి తగ్గట్టుగానే ఈ సీక్వెల్‌ను కూడా గ్రాండ్ రేంజ్‌లో తెరకెక్కిస్తున్నారని తెలుస్తోంది. డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న ‘అఖండ 2’ కోసం ఇప్పుడు బాలయ్య అభిమానులతో పాటు సినీ ప్రేక్షకులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు, ఈ పాట విజయంతో సినిమా టీమ్‌పై భారీ బజ్ ఏర్పడి, ట్రైలర్ అప్‌డేట్ కోసం అభిమానులు కౌంట్‌డౌన్ మొదలుపెడుతున్నారు.

# త్వరలో అనుపమ ‘లాక్‌డౌన్’

**వేద న్యూస్, డెస్క్:**





యువ నటి అనుపమ పరమేశ్వరన్ తెరపై కనిపించకుండా గడిచిన ఏడాదిన్నర తర్వాత మళ్లీ ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమవుతున్నారు. కరోనా తర్వాతి కాలంలో చోటుచేసుకున్న భావోద్వేగాలు, ఒత్తిడులు, అనిశ్చితి నేపథ్యంలో రూపుదిద్దుకున్న ఆమె తాజా చిత్రం ‘లాక్‌డౌన్’ ఇప్పుడు థియేటర్లలో విడుదలకు సన్నాహాలు జరుపుతోంది. సుదీర్ఘమైన షూటింగ్ షెడ్యూల్స్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు, డిజిటల్ టెక్నికల్ అప్గ్రేడ్స్ కారణంగా విడుదల ఆలస్యమైన ఈ చిత్రం ఇప్పుడు పూర్తిగా రెడీ అయిపోయిందని యూనిట్ వర్గాలు వెల్లడించాయి. ఈ థ్రిల్లర్‌లో అనుపమ పాత్ర కథను ముందుకు తీసుకెళ్లే కేంద్రమైన బిందువుగా ఉంటుంది. ఒక ఇంట్లో ఒంటరిగా చిక్కుకుపోయిన యువతీ ఎదుర్కొనే మానసిక ఒత్తిడి, బయట ప్రపంచంలో జరుగుతున్న కల్లోల పరిస్థితులు..ఈ రెండూ కలిసి ప్రేక్షకుడిని చివరి వరకు ఉత్కంఠలో ఉంచుతాయని దర్శకుడు అంటున్నారు. వాస్తవ సంఘటనల నుంచి ప్రేరణ పొందిన కొన్ని సన్నివేశాలు ప్రేక్షకుల్ని ఆవేశానికి గురిచేస్తాయని, అనుపమ లుక్ మరియు ఎమోషనల్ ఇంటెన్సిటీ ఈ సినిమాకు ప్రధాన బలం అవుతాయని చిత్రం నిర్మాతలు చెబుతున్నారు. టెక్నికల్‌గా కూడా, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సౌండ్ డిజైన్, కెమెరా వర్క్..ముఖ్యంగా ఇంట్లో సెట్ చేసిన లోలైట్ సీక్వెన్స్‌లు..సస్పెన్స్ టోన్‌కు తగ్గట్లుగా రూపొందించబడ్డాయి. చిత్రం మొత్తం ఒకే ప్రదేశంలో సాగినప్పటికీ, కథలో ఉండే మలుపులు, అనుపమ నటన, పక్కా టెన్షన్..డ్రైవన్ స్టోరీటెల్లింగ్ సోషల్ మీడియాలో ఇప్పటికే మంచి చర్చకు దారి తీసింది. విడుదల తేదీని అధికారికంగా త్వరలో ప్రకటించనున్నారు. ట్రేడ్ వర్గాలు ఈ చిత్రంపై పాజిటివ్ బజ్ ఉన్నదని తెలిపారు. కరోనా సమయంలో సామాన్యులెవరైనా అనుభవించిన భయం, ఒంటరితనం, ఆశ..ఈ మూడు భావాల్ని కలగలిపి చెప్పే కథగా ‘లాక్‌డౌన్’ నిలుస్తుందనే విశ్వాసాన్ని చిత్ర బృందం వ్యక్తం చేసింది.

# ‘కితకితలు’ కష్టమే

## అల్లరి నరేశ్ కీలక వ్యాఖ్యలు

**వేద న్యూస్, డెస్క్:**



టాలీవుడ్‌లో కామెడీ సినిమాలో తన ప్రత్యేకత చూపిన యాక్టర్ అల్లరి నరేశ్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం ‘12ఏ రైల్వే కాలనీ’ నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాకు నాని కాసరగడ్డ దర్శకత్వం వహిస్తున్నాడు. డాక్టర్ కామాక్షి భాస్కర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా ట్రైలర్‌కు ఇప్పటికే మంచి స్పందన వచ్చింది. ప్రచారాల సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అల్లరి నరేశ్ కామెడీ సినిమాలపై ఆసక్తికర విషయాలు వెల్లడించారు. “కామెడీ సినిమాలు తీయడం ఇప్పుడు చాలా కష్టతరమైన పరిస్థితి. ఇప్పుడు చిన్నపాటి ‘కితకితలు’ చేస్తే బాడీ షేమింగ్, వ్యక్తిగత సున్నిత అంశాలపై ప్రతికూల స్పందన వస్తుంది. ప్రేక్షకులు ఇప్పుడు ఆర్గానిక్‌గా, సెన్సిబుల్‌గా ఉండే కామెడీ కోరుకుంటున్నారు. జోకులు ఖచ్చితంగా ఆర్గానిక్‌గా ఉండాలి, ఇతర మీడియా మీమ్స్ కాపీ చేయకూడదు” అని అల్లరి నరేశ్ అన్నారు. అతను గతంలో రైమింగ్ డైలాగ్స్, కౌంటర్స్‌తో సాగే కామెడీ సినిమాలు చేస్తారని, ఇప్పుడు ప్రేక్షకుల అభిరుచి ప్రతీ దశాబ్దానికి మారుతూ వస్తుందన్నారు. ఈ పరిస్థితుల్లో సున్నితమైన, భావోద్వేగాలను దెబ్బతీశే సన్నివేశాలు తప్పించుకోవడం అవసరమని చెప్పారు. ఈ చిత్రంలో సాయికుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, గగన్ విహారి, అనిష్ కురువిల్లా, మధుమణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భీమ్స్ సిసిరోలి సంగీతం అందిస్తున్నారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస్ చిట్టూరి నిర్మిస్తున్న ఈ సినిమా కు ‘పొలిమేర’, ‘పొలిమేర 2’ ఫేం డాక్టర్ అనిల్ విశ్వనాథ్ కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు సమకూర్చుతున్నారు.

# ఫ్యాన్స్.. బీ అలర్ట్

## – అది నా నంబర్ కాదు: నటి శ్రియ నకిలీ వాట్సాప్ ఖాతా కలకలం


**వేద న్యూస్, డెస్క్:**



దేశంలో సైబర్ మోసాలు కొత్త కొత్త రూపాల్లో వెలుగుచూస్తుండగా, ఇప్పుడు బాలీవుడ్ ,టాలీవుడ్‌కు చెందిన ప్రముఖ నటీమణుల పేర్లు కూడా మోసగాళ్ల చేతికి ఆయుధాలుగా మారుతున్నాయి. కొద్ది రోజుల క్రితం నటి అదితి రావు హైదరీ పేరుతో సృష్టించిన నకిలీ వాట్సాప్ ఖాతాతో ఫోటోగ్రాఫర్లను టార్గెట్ చేసిన ఘటన పెద్దగా హడావుడి చేసింది. ఆ ప్రభంజనం చల్లారక ముందే ఇప్పుడు నటి శ్రియ శరణ్ కూడా ఇదే మోసగాళ్ల బారినపడింది. తన పేరుతో నకిలీ వాట్సాప్ నంబర్ తిరుగుతోందని తెలుసుకున్న వెంటనే, ఈ విషయంపై శ్రియ స్వయంగా సోషల్‌మీడియా వేదికగా స్పందించారు. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేస్తూ అభిమానులకు అప్రమత్తం కావాలని హెచ్చరిక జారీ చేశారు. “సోషల్ మీడియాలో తిరుగుతున్న ఈ వాట్సాప్ నంబర్ నాది కాదు నా పేరుతో డబ్బులు అడుగుతున్నవారితో జాగ్రత్తగా ఉండండి. ఇలాంటి సంఘటనలు చాలా బాధ కలిగిస్తాయి. ముఖ్యంగా, ఆ నకిలీ వ్యక్తి నా కుటుంబ సభ్యులకు, నేనిప్పుడు పనిచేయబోయే వారికి కూడా మెసేజ్‌లు పంపుతున్నాడంటే సైబర్ నిపుణులు కూడా ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ప్రత్యేకంగా సెలెబ్రిటీ పేరుతో వచ్చే సందేశాలను నిర్ధారించకుండా నమ్మకూడదని హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం శ్రియ పోస్ట్ సోషల్‌మీడియాలో విస్తృతంగా షేర్ అవుతూ, నకిలీ మోసగాళ్లపై అవగాహన పెంచుతోంది.

# జీవితం ‘సినిమా’ కాదు!

## – ఇంట్రెస్టింగ్‌గా రామ్ పోతినేని ‘ఆంధ్రా కింగ్ తాలూకా’ ట్రైలర్




**వేద న్యూస్, డెస్క్:**

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని నటిస్తున్న తాజా మాస్ ఎంటర్‌టైనర్ ‘ఆంధ్రా కింగ్ తాలూకా’ నుండి ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ట్రైలర్ విడుదలైన కొద్దిసేపటికే సోషల్ మీడియా అంతా హల్‌చల్ చేస్తూ యూట్యూబ్ ట్రెండింగ్‌లోకి దూసుకెళ్లింది. రామ్ ఈ చిత్రంలో మాస్ అటిట్యూడ్‌తో, పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో కనిపించడం అభిమానుల్లో భారీ ఎక్సైట్మెంట్ రేపింది. దర్శకుడు పి. మహేష్ బాబు రూపొందిస్తున్న ఈ సినిమాలో రామ్ పాత్ర పూర్తిగా మాస్ ఎనర్జీతో నిండి ఉంది. ముఖ్యంగా రామ్ డైలాగ్ డెలివరీ, స్టైల్, యాక్షన్ సీక్వెన్సులు ట్రైలర్ మొత్తం హైలైట్‌గా నిలిచాయి. ఈసారి రామ్ పూర్తిగా తన ఓల్డ్ మాస్ ఫార్మ్‌లోకి వెళ్లాడని ట్రైలర్ చూసిన వాళ్లు కామెంట్స్‌లో ప్రశంసిస్తున్నారు. రామ్ నటనలో ఉన్న ఫైర్ ఈ చిత్రానికి పెద్ద ప్లస్ అవుతుందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఈ సినిమాలో కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర పోషించిన ‘ఆంధ్రా కింగ్’ పాత్ర కథలో కీలకం. ట్రైలర్‌ను పరిశీలిస్తే ఉపేంద్ర పాత్రకు రామ్ ఉన్న అత్యంత వీరాభిమానం కథలో ప్రధాన ఎమోషనల్ లైన్‌గా అమరింది. ఒక అభిమాని తన అభిమాన నటుడిని ఎంతగానో ప్రేమిస్తాడో, ఆ ప్రేమను దుర్వినియోగం చేసే సందర్భాలు వచ్చేప్పుడు ఏం జరుగుతుందో అనే ఆసక్తికరమైన కోణాన్ని దర్శకుడు చూపించనున్నాడనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రామ్ – ఉపేంద్రల మధ్య ఉన్న ఫ్యాన్%-%స్టార్ కనెక్షన్ ట్రైలర్ చివరి క్షణాల్లో మరింత భావోద్వేగంగా ఉత్కంఠ కలిగించింది. ఇదిలా ఉండగా, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రానికి వివేక్–మెర్విన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు అదనపు శక్తినిచ్చింది. సినిమాటోగ్రఫీ గ్రాండియర్‌గా ఉండటం, ప్రతి ఫ్రేమ్‌లో రిచ్ విజువల్స్ కనిపించడం ద్వారా ఈ చిత్రం భారీ మాస్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందు రాబోతుందనే నమ్మకాన్ని కలిగించింది. భాగ్యశ్రీ బోర్సే ఈ చిత్రంలో రామ్ సరసన నటిస్తుండగా, రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ తదితరులు కీలక పాత్రలను పోషిస్తున్నారు. పూర్తిగా మాస్ యాక్షన్, స్టైల్, ఎమోషన్ కలయికతో వచ్చే ‘ఆంధ్రా కింగ్ తాలూకా’ నవంబర్ 28, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ ట్రైలర్ చూస్తుంటే రామ్ మరోసారి థియేటర్లలో మాస్ హవా క్రియేట్ చేయడం ఖాయమని అభిమానులు అంటున్నారు.

# వారణాసి.. ‘రణ కుంభ’

## – రాజమౌళి చిత్రం నుంచి ఆడియో రిలీజ్



**వేద న్యూస్, డెస్క్:**

దిగ్గజ దర్శకుడు రాజమౌళి మహేశ్ బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ పాన్ – ఇండియా చిత్రం ‘వారణాసి’పై ఇప్పటికే అభిమానుల్లో అంచనాలు ఆకాశానికి చేరాయి. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా వస్తోన్న ఈ చిత్రంలో మహేశ్ బాబు కొత్త అవతారంలో కనిపించబోతున్నట్టు సంకేతాలు స్పష్టంగా ఉన్నాయి. అలాంటిది ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషనల్ కంటెంట్ ఏదైనా వచ్చినా సోషల్ మీడియాలో వైరల్ కావడం ఖాయం. ఈ నేపథ్యంలో తాజాగా చిత్రబృందం విలన్ పాత్రలో నటిస్తున్న పృథ్వీరాజ్ సుకుమారన్‌కు సంబంధించిన సాంగ్ ‘రణ కుంభ’ ఆడియోను విడుదల చేసింది. “ప్రళయం ప్రళయం” అంటూ పవర్‌ఫుల్‌గా ప్రారంభమయ్యే ఈ సాంగ్ పూర్తిగా మాస్ ఎలిమెంట్స్‌తో నిండి ఉంది. పృథ్వీరాజ్ పోషిస్తున్న కుంభ పాత్ర యొక్క క్రూరత్వం, ఘోరమైన శక్తి, రాజసం ఈ పాటలో స్పష్టంగా ప్రతిబింబించింది. స్క్రీన్‌పై విలన్ ఎంత భయంకరంగా కనిపిస్తాడో, ఆ భయాన్ని ప్రేక్షకుల చెవుల్లో ముందుగానే వినిపించే విధంగా ఎంఎం కీరవాణి ఈ కంపోజిషన్‌ను రూపొందించారు. సినిమాలో పృథ్వీరాజ్ పాత్ర అత్యంత కీలకమని, మహేశ్ బాబు పాత్రకు పూర్తి విరుద్ధంగా నిలబడి కథను ముందుకు నడిపిస్తుందని ఇప్పటికే చిత్ర యూనిట్ క్లారిటీ ఇచ్చింది. దీనికి కొనసాగింపుగానే వచ్చిన ‘రణ కుంభ’ సాంగ్‌లో ఉన్న భారీతనం కథలోని ద్వంద్వతత్వాన్ని అద్భుతంగా చేరవేసింది. ముఖ్యంగా కోరస్ భాగాలు, శంఖ నాదాలు, యుద్ధ డ్రమ్స్‌లాంటి సౌండ్ ఎలిమెంట్స్ పాటకు మరింత ఫైర్ ఇచ్చాయి. ఇటీవలే రామోజీ ఫిల్మ్ సిటీలో నిర్వహించిన ‘గ్లోబ్‌ట్రాటర్’ ఈవెంట్‌లో ఈ పాటను ప్రత్యక్షంగా పృథ్వీరాజ్ పాడినట్లు సమాచారం. అప్పుడే ప్రేక్షకులు స్పందించి నిలబడేలా చప్పట్లతో హోరెత్తించారు. ఇప్పుడు ఆ పాట అధికారికంగా రిలీజ్ అయి యూట్యూబ్‌లో అప్రతిహతంగా వైరల్ అవుతోంది. మహేశ్ అభిమానులు మాత్రమే కాదు, పృథ్వీరాజ్ అభిమానులు కూడా ఈ పాటను భారీగా షేర్ చేస్తున్నారు. కేఎల్ నారాయణ దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌లో ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుండటం మరో ప్రత్యేక ఆకర్షణ. రాజమౌళి – కీరవాణి కాంబినేషన్ అంటేనే ప్రేక్షకులకు ప్రత్యేక అంచనాలు ఉంటాయి. ఈ సాంగ్ ఆ అంచనాలను మరింత పెంచి సినిమా కోసం వేచి చూస్తున్న ఫ్యాన్స్‌లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది

# సతికి పతి కాస్ట్లీ గిఫ్ట్



**వేద న్యూస్, డెస్క్:**

లేడీ సూపర్ స్టార్ నయనతార బుధవారం తన 41వ పుట్టిన రోజును జరుపుకుంటున్నారు. తెలుగుతో పాటు తమిళ, మళయాళ రంగాల్లో స్టార్‌డమ్ సొంతం చేసుకున్న నయన్‌కు ఈ ప్రత్యేక రోజున సినీ తారలు, మిత్రులు, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఈ బర్త్‌డేలో అందరి దృష్టిని ఆకర్షించిన విషయం ఒక్కటే..ఆమె భర్త విఘ్నేష్ శివన్ ఇచ్చిన లగ్జరీ గిఫ్ట్. నయన్ పుట్టినరోజు సందర్భంగా విఘ్నేష్ శివన్ తన భార్యపై ఉన్న ప్రేమను సోషల్ మీడియాలో వ్యక్తం చేస్తూ ఒక గ్రాండ్ సర్ప్రైజ్ గిఫ్ట్‌ను అందించారు. అదే రోల్స్ రాయిస్ బ్లాక్ బ్యాడ్జ్ స్పెక్టర్. భారత మార్కెట్లో ఈ లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ ధర సుమారు రూ.10 కోట్లు ఉండటం విశేషం. ఈ ఖరీదైన గిఫ్ట్‌ను అందుకున్న కొత్త కారు ముందు నిలబడి దిగిన ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. “క్యూట్ ఫ్యామిలీ”, “గోల్స్”, “పర్ఫెక్ట్ కపుల్” అంటూ నెటిజన్లు కామెంట్లతో ముంచెత్తుతున్నారు. తన స్టైల్, స్టార్ ఇమేజ్, వ్యక్తిత్వం నయనతార బర్త్‌డేను విఘ్నేష్ శివన్ నిజంగా రాయల్టీ లెవెల్లో సెలబ్రేట్ చేశారు.